జాతీయ తెలుగు దినపత్రిక

# ప్రజాపాలన

NEWS IS RIGHT

Published from Hyderabad, Vishakhapatnam, Vijayawada*

https://prajapalana.com/epaper.php

సంపుటి 15 సంచిక 312 విశాఖపట్నం | ఆదివారం 09 జులై 2023 | 8 పేజీలు | వెల : 5.00



కావలెను

రాష్ట్ర వ్యాప్తంగా నూతన శకాన్ని లిఖించబోతున్న

పూలే అంబేద్కర్ రాజ్యాధికార సమితి

ఆంధ్రప్రదేశ్ 175 నియోజకవర్గాల నుంచి 175 మంది వాలంటీర్స్ ని నియమిస్తుంది.

ప్రతి వాలంటీర్ కు

నెలకు Rs.25,000/-

Salary ఇవ్వబడును.

విద్యా, వయసుతో సంబంధం లేకుండా ఎవరైనా వాలంటీర్ గా చేరవచ్చు.

ఆసక్తి గలవారు మీ బయోడేటాను ఆధార్ కార్డు తో సహా

మీ ప్రాంతంలో ఉన్న పార్స్ లీడర్స్ ని సంప్రదించవచ్చు.

లేదా ఈ క్రింది నెంబర్

7660027683 కి వాట్సాప్ చేయగలరు.


# కాజీపేటలో రైల్వే ఉత్పత్తి కేంద్రకు మోదీ శంకుస్థాపన





హైదరాబాద్ (ప్రజాపాలన ప్రతినిధి): కాజీపేటలో రైల్వే మాన్యుఫ్యాక్చరింగ్ యూనిట్ నిర్మాణానికి భారత ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ వరంగల్ లో శనివారం శంకుస్థాపన చేశారు. వీటితో పాటు ప్రధాని తెలంగాణ రాష్ట్రంలో అనేక ఇతర ముఖ్యమైన జాతీయ రహదారి ప్రాజెక్టులకు కూడా శంకుస్థాపన చేశారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ రాష్ట్ర గవర్నర్ డా. తమిళిసై సౌందరరాజన్, కేంద్ర రోడ్డు రవాణా,జాతీయ రహదారుల శాఖ మంత్రి నితిన్ జైరాం గడ్కరీ, కేంద్ర సాంస్కృతిక, పర్యాటక శాఖ, ఈశాన్య ప్రాంత అభివృద్ధి మంత్రి జి. కిషన్ రెడ్డి, గౌరవ ఎంపీ బండి సంజయ్ కుమార్ తో పాటు దక్షిణ మధ్య రైల్వే జనరల్ మేనేజర్ అరుణ్ కుమార్ జైన్, రైల్వే శాఖలోని ఇతర ఉన్నతాధికారులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ప్రధాని నరేంద్ర మోదీ మాట్లాడుతూ, రాష్ట్రంలో దాదాపు రూ. 6100 .కోట్ల విలువైన అనేక ముఖ్యమైన మౌలిక సదుపాయాల అభివృద్ధి ప్రాజెక్టులకు శంకుస్థాపన చేసిన సందర్భంగా తెలంగాణ ప్రజలకు శుభాకాంక్షలు తెలిపారు. దేశాభివృద్ధికి తెలంగాణ రాష్ట్రం అందించిన సహకారం ఎల్లప్పుడూ గొప్పదని ప్రధాన మంత్రి పేర్కొన్నారు. భారతదేశాన్ని ప్రపంచంలోనే 5వ అతి పెద్ద ఆర్థిక వ్యవస్థగా రూపు దిద్దుకోవడంలో తెలంగాణ ప్రజలదే కీలకపాత్ర అని అన్నారు. దేశ చరిత్రలో ఒక స్వర్ణయుగాన్ని చూస్తున్నామని, దేశ పురోగతిలో ప్రతి అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని ఆయన కోరారు. గత తొమ్మిదేళ్లలో భారత ప్రభుత్వం తెలంగాణ ప్రాంతంలో మౌలిక సదుపాయాల అభివృద్ధి, మెరుగైన అనుసంధానంపై ప్రత్యేక దృష్టి సారించిందన్నారు. అనేక సంవత్సరాలుగా వేలాది ఆధునిక కోచ్‌లు, లోకోమోటివ్‌ల ఉత్పత్తితో భారతీయ రైల్వేలు తయారీ రంగంలో నూతన శిఖరాలకు చేరుకుంటుందని ప్రధాని తెలిపారు. భారతీయ రైల్వేలు ప్రారంభించిన మేక్ ఇన్ ఇండియా కాన్సెప్ట్‌లో భాగంగా ఇప్పుడు కాజీపేట కూడా గర్వించదగిన భాగస్వామిగా మారిందని ఆయన తెలిపారు .కాజీపేటలో రైల్వే మాన్యుఫ్యాక్చరింగ్ యూనిట్‌ను నిర్మించడం వల్ల నూతనంగా ఉపాధి అవకాశాలు లభిస్తాయని, ఈ ప్రాంతంలోని అనేక కుటుంబాలకు ప్రయోజనం చేకూరుతుందని చెప్పారు. తయారీ యూనిట్ నెలకు దాదాపు 200 వ్యాగన్‌లను ఉత్పత్తి చేస్తుందని ఆయన తెలిపారు. తన ప్రసంగం చివరలో తెలంగాణను అభివృద్ధి పథంలో ముందుకు తీసుకెళ్లాలని కోరుతూ భారత ప్రభుత్వం 'సబ్కా సాథ్, సబ్‌కా వికాస్' కూడా ఇదే విదానమని ప్రదాని వివరించారు . (మిగతా 2లో..)



## ఇడుపులపాయ ఘాట్‌లో

# వైఎస్ఆర్ కు నివాళి ..



ఇడుపులపాయ:(ప్రజాపాలన ప్రతినిధి): దివంగత సీఎం వైఎస్ రాజశేఖర్ రెడ్డి జయంతి సందర్భంగా కడప జిల్లా ఇడుపులపాయలోని వైఎస్సార్ ఘాట్ వద్ద నివాళులర్పించారు ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి, వైఎస్ ఆర్ తనయుడు జగన్మోహన్ రెడ్డి. అనంతపురం జిల్లా కళ్యాణదుర్గంలో జరిగిన కార్యక్రమంలో పాల్గొన్న జగన్.. అక్కడి నుంచి రోడ్డు మార్గంలో ఇడుపులపాయ ఎస్టేట్‌కు చేరుకున్నారు. అక్కడ తల్లి విజయమ్మ, ఇతర కుటుంబ సభ్యులతో కలిసి వైఎస్‌కు నివాళులర్పించారు. . అనంతరం ప్రత్యేక ప్రార్థనల్లో పాల్గొన్నారు. అంతకుముందు ఉదయం వైఎస్సార్‌టీపీ అధినేత్రి వైఎస్ షర్మిల తన తండ్రి సమాధి వద్ద నివాళులర్పించారు. అనంతరం అక్కడి వైఎస్సార్ విగ్రహానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో వైఎస్ షర్మిల కుమారుడు రాజారెడ్డి, కూతురు అంజలి, దివంగత జార్జిరెడ్డి సతీమణి వైఎస్ భారతమ్మ, టీటీడీ చైర్మన్ వైవీ సుబ్బారెడ్డి సతీమణి స్వర్ణలత.. తదితరులు పాల్గొన్నారు.

# దేశంలో ఎక్కడా లేని విధంగా పంట బీమా..: జగన్

## రూ.1,117 కోట్ల పంపిణీకి శ్రీకారం



అనంతపురం: (ప్రజాపాలన ప్రతినిధి):దేశంలోనే ఎక్కడా లేని విధంగా రైతుల ఖాతాల్లో పంట బీమా పరిహారం జమ చేస్తున్నామని ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి చెప్పారు. అనంతపురం జిల్లా కళ్యాణదుర్గంలో ఈ రోజు వైఎస్సార్ రైతు దినోత్సవంలో సీఎం పాల్గొన్నారు. 2022-ఖరీఫ్‌లో పంటలు నష్టపోయిన రైతులకు బీమా పరిహారం విడుదల చేశారు. ఈ సందర్భంగా నిర్వహించిన బహిరంగ సభలో జగన్ మాట్లాడుతూ బీమా పరిహారం రూ. 1,117 కోట్ల పంపిణీకి శ్రీకారం చుట్టామని, దీంతో రాష్ట్రవ్యాప్తంగా 10.2 లక్షల మంది రైతులకు లబ్ధి చేకూరనుందని తెలిపారు. చంద్రబాబు గజ దొంగల ముఠా మొసలి కన్నీరు కారుస్తోందని ఏపీ సీఎం వైఎస్ జగన్ మండిపడ్డారు. గతంలో కరవు వచ్చినా చంద్రబాబు ప్రభుత్వంలో పరిహారం ఇవ్వలేదని ఆరోపించారు.గతంలో పేదలను చంద్రబాబు ఎందుకు పట్టించుకోలేదు ? చంద్రబాబు పాలనలో డబ్బంతా ఎవరి జేబుల్లోకి వెళ్లింది ? రాబోయే రోజుల్లో ఇంకా మోసం చేసే ప్రయత్నం చేస్తారు. నైతికత లేని వ్యక్తిని చంద్రబాబు అంటారు. వీళ్లలా నాకు అబద్ధాలు చెప్పడం రాదని జగన్ అన్నారు. ఐదేళ్లలో చంద్రబాబు బీమా పరిహారంగా రైతులకు చెల్లించింది కేవలం రూ. 3,411 కోట్లు. తాము అధికారంలోకి వచ్చాక రైతులకు చెల్లించింది రూ. 7,802 కోట్లు అన్నారు. ఏ ఒక్క రైతుకు ఇబ్బంది కలగకుండా ఇన్సూరెన్స్ ప్రీమియం కట్టామని చెప్పారు. ఐదేళ్లలో చంద్రబాబు.. రైతులకు అరకొరగా బీమా డబ్బులు చెల్లించారని విమర్శించారు. మనకు పాడి పంటలు ఉండే పాలన కావాలా.. నక్కలు, తోడేళ్లు ఉండే పాలన కావాలా ? రైతు రాజ్యం కావాలా.. రైతులను మోసం చేసే పాలన కావాలా ? రైతుకు తోడుగా ఆర్బీకే వ్యవస్థ కావాలా.. దళారీ వ్యవస్థ కావాలా ? పేదల ప్రభుత్వం కావాలా.. పెత్తందారుల ప్రభుత్వం కావాలా? ఏ ప్రభుత్వం కావాలో ప్రజలు ఆలోచించుకోవాలని జగన్ అన్నారు.

# సీఎం పదవికి రాజీనామా చెయ్యాలని ఏక్‌నాథ్ షిండేకు చెప్పారు: ఆదిత్య ఠాక్రే



ముంబై: (ప్రజాపాలన ప్రతినిధి):మహారాష్ట్ర రాజకీయాలు రసవత్తరంగా మారాయి. ఉద్ధవ్ ఠాక్రే కుమారుడు ఆదిత్య ఠాక్రే తాజాగా సంచలన వ్యాఖ్యలు చేశారు. సీఎం పదవికి రాజీనామా చెయ్యాలని ఏక్‌నాథ్ షిండేకు చెప్పినట్లుగా తనకు తెలిసిందన్నారు. ఈ నేపథ్యంలో త్వరలో ప్రభుత్వంలో మార్పులు జరుగుతాయని మీడియాతో అన్నారు. డిప్యూటీ సీఎంగా ప్రమాణ స్వీకారం చేసిన ఎన్సీపీ నేత అజిత్ పవార్ ఆ పార్టీలో తిరుగుబాటు చేసి తన వర్గంతో కలిసి ప్రభుత్వంలో చేరిన సంగతి తెలిసిందే. ఈ పరిణామాల నేపథ్యంలో ఏక్‌నాథ్ షిండే వర్గాన్ని బీజేపీ పెద్దగా పట్టించుకోవడం లేదని తెలుస్తున్నది. అలాగే అజిత్ పవార్ వర్గానికి ప్రాముఖ్యత ఇచ్చి ఆయనను సీఎం చేసేందుకు బీజేపీ యోచిస్తున్నట్లు సమాచారం.కాగా, అజిత్ పవార్ వర్గం ప్రభుత్వంలో చేరినప్పటి నుంచి ఏక్‌నాథ్ షిండే వర్గం చాలా అసంతృప్తితో ఉన్నట్లు శివసేన (యూబీటీ) నేత సంజయ్ రౌత్ తెలిపారు. ఈ నేపథ్యంలో సుమారు 20 మంది షిండే వర్గం ఎమ్మెల్యేలు తమను సంప్రదించినట్లు చెప్పారు. మరోవైపు సీఎం పదవికి ఏక్‌నాథ్ షిండే రాజీనామా చేయబోరని ఆయన వర్గం తెలిపింది. ఎమ్మెల్యేలు, ఎంపీలకు షిండేపై పూర్తి నమ్మకం ఉందని ఆయన వర్గం నేత ఉదయ్ సామంత్ తెలిపారు. షిండే ప్రతిష్ఠను దిగజార్చేందుకు ఇలాంటి వదంతులను వ్యాప్తి జేస్తున్నారని విమర్శించారు.

# బెంగాల్ పంచాయతీ ఎన్నికలు హింసాత్మకం.. 12 మంది మృతి



కోల్‌కతా : (ప్రజాపాలన ప్రతినిధి): పశ్చిమ బెంగాల్‌లో పంచాయతీ ఎన్నికలు హింసాత్మకంగా మారాయి. అధికార పార్టీ టీఎంసీ, ప్రతిపక్ష పార్టీ బీజేపీ కార్యకర్తల మధ్య చోటు చేసుకున్న ఘర్షణలు యుద్ధ వాతావరణాన్ని తలపిస్తున్నాయి. బాంబు దాడులు, బుల్లెట్ల వర్షంతో రక్తపుటేరులు పారుతున్నాయి. ఆయా ప్రాంతాల్లో చోటు చేసుకున్న ఘర్షణల్లో 12 మంది మృతి చెందారు. ఇందులో ఐదుగురు టీఎంసీ కార్యకర్తలు, ఒకరు బీజేపీ కార్యకర్త, మరొకరు సీపీఎం పార్టీకి చెందిన కార్యకర్త ఉన్నారు. మిగతా ఐదుగురి వివరాలు తెలియాల్సి ఉంది.ఆయా పార్టీల మధ్య నెలకొన్న ఘర్షణలను నిలువరించేందుకు పోలీసులు యత్నిస్తున్నారు. కేంద్ర బలగాలను భారీ మోహరించారు. అల్లరి మూకలు, ఆందోళనకారులపై పోలీసులు చర్యలు తీసుకుంటున్నారు. పోలింగ్ కేంద్రాల వద్ద ఎలాంటి అవాంఛనీయ ఘటనలకు తావివ్వకుండా పోలీసులు మూడంచెల భద్రత కల్పిస్తున్నారు. పంచాయతీ ఎన్నికలకు ఉదయం 7 గంటలకు పోలింగ్ ప్రక్రియ ప్రారంభమైంది. 5.67 కోట్ల మంది తమ ఓటు హక్కును వినియోగించుకోనున్నారు. ఇప్పటికే చాలా మంది ఓటు వేశారు. ఇక పంచాయతీ ఎన్నికల్లో 2.06 లక్షల మంది అభ్యర్థులు పోటీలో ఉన్నారు. 22 జిల్లాల్లోని 63,229 గ్రామ పంచాయతీలకు, 9,730 పంచాయతీ సమితిలకు, 20 జిల్లాల్లోని 928 జిల్లా పరిషత్‌లకు ఎన్నికలు కొనసాగుతున్నాయి.

# ఏరువాకలో యువ నేత..

## రైతులతో కలిసి నాట్లు వేసిన రాహుల్



న్యూఢిల్లీ:(ప్రజాపాలన ప్రతినిధి): 'మోదీ ఇంటి పేరు' విషయంలో ఎన్ని ఎదురుదెబ్బలు తగులుతున్నప్పటికీ కాంగ్రెస్ సీనియర్ నేత, మాజీ ఎంపీ రాహుల్ గాంధీ ప్రజలతో మమేకమవుతూ ముందుకుసాగుతున్నారు. వారి కష్టాలు, సమస్యలు తెలుసుకుంటున్నారు. శనివారం ఉదయం ఆయన ఢిల్లీ నుంచి హిమాచల్‌ప్రదేశ్‌లోనిషిమ్లా వెళ్తున్నారు. ఈ క్రమంలో మార్గమధ్యలో హర్యానాలోని సోనీపట్ సమీపంలో ఉన్న మదీనా గ్రామ శివార్లలోని పొలాల్లో పనిచేసుకుంటున్న రైతులను చూసి తన కాన్వాయ్‌ను ఆపారు. ప్యాంటును మోకాళ్లవరకు మడిచి పొలంలోకి దిగారు. అక్కడ వరినాటుతున్న రైతులతో ఆప్యాయంగా మాట్లాడారు. వారి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. వారితో కలిసి వరి నాట్లు వేశారు. ట్రాక్టర్ ఎక్కి దుక్కిదున్నారు.రాహుల్ గాంధీ భారత్ జోడో యాత్రలో అన్ని వర్గాల ప్రజలతో మాట్లాడిన విషయం తెలిసిందే. అదే పంథాను ఆయన ఇప్పటికీ కొనసాగిస్తున్నారు.


జై భీమ్

బహుజనులు అంటే ఎవరు?

ఈ దేశం బాగుండాలని కోరుకునే ప్రతి ఒక్క మైనారిటీ SC,ST,BC,OC కులాల్లో ఉన్న ప్రజలందరు బహుజనులే

ఏకైక లక్ష్యం బహుజన రాజ్యాధికారం సాధించడమే

ఆలోచించండి!

- 2016 లెక్కల ప్రకారం నేషనల్ శాంపిల్ సర్వే (NSSO) వారు కులాల జనాభా నిష్పతి
- BC 41%, SC 20%, ST 9%, OC 30%
- ప్రస్తుతం అనుభవిస్తున్న రిజర్వేషన్స్ BC 27%, SC15.5%, ST 7.5%, OC 50%

ఆలోచించండి!

రిజర్వేషన్ కావాలా? రిప్రజెంటేషన్ కావాలా?

జనాభా ప్రాతిపదికన రిజర్వేషన్స్ కావాలని ప్రతిపాదిస్తుంది

50% రిప్రజెంటేషన్

మహిళలకు 50% రిప్రజెంటేషన్ (రిజర్వేషన్స్) కల్పించడమే మా ధ్యేయం

బీసీలను సీఎం చెయ్యాలి

డాక్టర్ బి ఆర్ అంబేద్కర్ చెప్పిన మాస్టర్ కీ ని సాధించడమే మా నినాదం

అధిక జనాభా ఉన్న BCని CM చేయాలనేది లక్ష్యం

మనం గెలవాలంటే MAM ను ఆచరించాలి

MAM అంటే

M : ఆశయాలకు, నీకు ,మద్దతు ఇచ్చే వాళ్ళని మెంబర్స్ గా చేసుకోవాలి, నిన్ను ఇష్టపడే వాళ్ళని నాయకుడిగా నామినేట్ చేయాలి

A : నిన్ను నీ కమిటీలను కాపాడటానికి అడ్వకేట్స్ కమిటీని పెట్టాలి

M : నిన్ను ప్రపంచానికి పరిచయం చేసి నాయకుడుగా గెలిపించడానికి ప్రింట్ అండ్ ఎలక్ట్రానిక్ మీడియా మీ చేతిలో ఉండాలి

5 లక్షల జనాభా ఉన్న ప్రతి కులం నుండి MLA గా MLC గా ఉండాలని సమర్ధిస్తుంది

కుల రహిత సమాజం

డాక్టర్ బి ఆర్ అంబేద్కర్ కోరుకున్న కులరహిత సమాజం కొరకు కులాంతర వివాహం చేసుకున్న వారి పిల్లలకు మరియు కులం వద్దు అనేవారికి సమతా కులం అని నమోదు చేయటానికి మద్దతు.

శివ భాగ్య రావు బహుజన్, IRS-vrs

నేషనల్ కన్వీనర్

పూలే అంబేద్కర్ రాజ్యాధికార సమితి (PARS)

జై పూలే జై భీమ్ జై బహుజన్ జై భారత్

# విశాఖలో 14వ రాష్ట్ర స్థాయి ఆత్మీయ సమావేశం



అంబేద్కర్ ఆలోచన ఫౌండేషన్ 14వ రాష్ట్రస్థాయి సమావేశంలో ప్రసంగిస్తున్న స్నేహ గ్రూప్ ఛైర్మన్ డాక్టర్ కటికల శివభాగ్యారావు

విశాఖపట్నం ప్రజాపాలన ప్రతినిధి: 2024 నాటికి ఆంధ్ర ప్రదేశ్ లో ఒక మార్పు కోసం న్యాయవాదులు మరియు మేధావులు కలిసి కట్టుగా పనిచేద్దాం అని అంబేద్కర్ ఆలోచన ఫౌండేషన్ పిలుపునిచ్చింది. ఎస్సీ, ఎస్టీ లకు ఒక ఐడెంటిటీ మరియు నిర్ణయ అధికారం కావాలని, ఆ దిశగా తొమ్మిది ఏళ్ళగా అంబేద్కర్ ఆలోచన ఫౌండేషన్ నిర్మాణం చేస్తుందని తెలిపింది. జరగబోయే ఎపి స్టేట్ బార్ కౌన్సిల్ ఎన్నికల్లో అంబేద్కర్ ఆలోచన ఫౌండేషన్ ఎంపిక చేసిన దాసరి శ్రీధర్, నేరెళ్ళ చంద్ర శేఖర్, పినిపే వెంకట రామ కృష్ణ లను గెలిపించడానికి సిద్ధం కావాలని ఫౌండేషన్ సభ్యులు న్యాయవాదులను కోరారు. డాక్టర్ అంబేద్కర్ ఆలోచన ఫౌండేషన్ దశాబ్ది ఉత్సవాలు సందర్భంగా 14వ రాష్ట్ర స్థాయి ఆత్మీయ సమావేశం విశాఖ లోని అంబేద్కర్ భవన్లో జరిగింది. రాష్ట్రంలోని అన్ని జిల్లాల నుండి పెద్ద ఎత్తున న్యాయవాదులు కార్యక్రమంలో పాల్గొన్నారు. అంబేద్కర్ ఆలోచన ఫౌండేషన్ రాష్ట్ర కన్వీనర్ బైపా అరుణ్ కుమార్, రాష్ట్ర అధ్యక్షులు రామకృష్ణ ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా మాస్టర్ కీ ఛానల్ అధినేత డాక్టర్ కె. శివ భాగ్యారావు, విశాఖ జిల్లా మాజీ న్యాయ మూర్తి జయ సూర్య హాజరయ్యారు. ఈ సందర్భంగా డాక్టర్ కే శివ భాగ్యరావు మాట్లాడుతూ కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ఎస్సీ ఎస్టీల నిధులు వినియోగించడంలో అన్యాయం చేస్తున్నాయని అన్నారు. దీనిపై ఓ 100 మంది న్యాయవాదులు కనుక నిష్పక్షపాతంగా న్యాయస్థానంలో పిల్ వేయగలిగితే న్యాయం జరగడానికి అవకాశం ఉందని పేర్కొన్నారు. లేదా ఒక వేళ ఫీజ్ ఆశిస్తే.. అందుకు స్నేహ క్లబ్ నుండి నామినల్ ఫీజ్ ఇవ్వడానికి తాను సహకరించగలననీ తెలిపారు. జరగబోయే బార్ కౌన్సిల్ ఎన్నికల్లో అన్ని కులాల వారిని కలుపుకుని బహుజన వాదంతో ముందుకు వెళ్లగలిగితే అంబేద్కర్ ఆలోచన ఫౌండేషన్ సభ్యులు గెలవగలుగుతారని అభిప్రాయం వ్యక్తం చేశారు. తాను కూడా బహుజన వాదంతో బీసీ ఎస్సీ ఎస్టీలను కలుపుకొని పూలే అంబేద్కర్ రాజ్యాధికారి సమితి పేరుతో పార్టీని స్థాపిస్తునట్లు తెలియజేశారు.

# కాజీపేటలో రైల్వే ఉత్పత్తి కేంద్రకు మోదీ శంకుస్థాపన

(మొదటి పేజీ తరువాయి)

ఈ సందర్భంగా సభను ఉద్దేశించి, గౌరవ కేంద్ర రోడ్డు రవాణా, జాతీయ రహదారుల శాఖ మంత్రి నితిన్ జైరామ్ గడ్కరీ మాట్లాడుతూ,ప్రభుత్వం మౌలిక సదుపాయాల అభివృద్ధికి అత్యధిక ప్రాధాన్యత నిస్తోందని పేర్కొన్నారు. గతి శక్తి పథకంలో భాగంగా, మౌలిక సదుపాయాల ప్రాజెక్టుల ప్రణాళిక నుండి అమలు వరకు ప్రతి దశను సరైన రీతిలో చట్టబద్ధంగా , సమన్వయం, కమ్యూనికేషన్‌తో చేపడుతున్నట్లు ఆయన చెప్పారు. ఫలితంగా ప్రాజెక్టులు శరవేగంగా పూర్తవుతున్నాయని, నేడు తెలంగాణ రాష్ట్రంలో జాతీయ రహదారి అనుసంధానం 5,000 కిలోమీటర్లకు చేరుకుందని చెప్పారు. ప్రధాన మంత్రి నాయకత్వంలో భారతదేశంలో రోడ్డు, రైల్వే రవాణా రంగాలు సంవత్సరాలుగా పెద్ద అభివృద్ధిని సాధించాయని కేంద్ర సాంస్కృతిక, పర్యాటక, ఈశాన్య ప్రాంత అభివృద్ధి మంత్రి జి. కిషన్ రెడ్డి పేర్కొన్నారు. రైలు అభివృద్ధి ప్రాజెక్టులపై ఆయన మాట్లాడుతూ,కాజీపేటలో రైల్వే మాన్యుఫ్యాక్చరింగ్ యూనిట్ ప్రాజెక్టును సుమారు 160 ఎకరాల్లో రూ. 521 కోట్లతో చేపట్టబడుతుందని, సంవత్సరానికి 2400 వ్యాగన్లను తయారు చేయాలని భావిస్తున్నారని తెలిపారు. దీంతోపాటు రైల్వేశాఖ హైదరాబాద్- యాదాద్రి ఎంఎంటీఎస్ ప్రాజెక్టును రూ. 350 కోట్లతో,సికింద్రాబాద్ రైల్వే స్టేషన్‌ను విమానాశ్రయ ప్రామాణిక సౌకర్యాలతో పునరాభివృద్ధి చేస్తున్నట్లు తెలిపారు.

నూతనంగా ఏర్పాటైన కాజీపేట రైల్వే తయారీ యూనిట్ యొక్క విశిష్ట లక్షణాలు:

మొదట్లో, నెలకు 200 వ్యాగన్‌ల పీరియాడిక్ ఓవర్‌హాలింగ్ ( పి ఓ హెచ్ ) చేపట్టేందుకు కాజీపేటలో వ్యాగన్ రిపేర్ వర్క్ షాప్ మంజూరు చేయబడింది. ప్రాజెక్ట్ రైల్ వికాస్ నిగమ్ లిమిటెడ్ ( ఆర్ వి ఎం ఎల్ ) కి అప్పగించబడింది. తరువాత, రైల్వేల ద్వారా వ్యాగన్ల అవసరం పెరగడం, స్థానిక పరిశ్రమను ప్రోత్సహించడానికి మరియు ఉపాధి కల్పన అవకాశాలను, ప్రజల సామాజిక-ఆర్థిక అభివృద్ధిని దృష్టిలో ఉంచుకుని తయారీ యూనిట్‌ను ఏర్పాటు చేయాలనే రాజకీయ నాయకుల నుండి తరచుగా వచ్చిన డిమాండ్ వంటి అనేక అంశాలను పరిగణనలోకి తీసుకుని కాజీపేటలోని 'వ్యాగన్ రిపేర్ షాప్' ను సుమారు రూ.521 కోట్లు అంచనా వ్యయంతో 'రైల్వే మ్యానుఫ్యాక్చరింగ్ యూనిట్'గా అప్‌గ్రేడ్ చేయబడుతోంది. కాజీపేటలోని రైల్వే తయారీ యూనిట్ మొదటి సంవత్సరంలో 1200 వ్యాగన్‌లను ఉత్పత్తి చేస్తుందని అంచనా వేయబడింది, అంటే నెలకు 100 వ్యాగన్‌లు. తదనంతరం, రెండవ సంవత్సరంలో తయారీ సామర్థ్యాన్ని సంవత్సరానికి 2400 వ్యాగన్‌లకు పెంచే అవకాశం ఉంది. కాజీపేటలోని రైల్వే తయారీ యూనిట్ తెలంగాణ రాష్ట్రంలోని హనుమకొండ ప్రాంతంలో నూతన పారిశ్రామిక అభివృద్ధికి పర్యావరణ వ్యవస్థను ప్రోత్సహిస్తుంది,

ఈ ప్రాంతంలోని ప్రజల సామాజిక-ఆర్థిక పురోగతిలో ముఖ్యమైన పాత్ర పోషిస్తుంది. ఈ కార్యక్రమంలో తెలంగాణ రాష్ట్ర బీజేపీ నాయకులు, కార్యకర్తలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

# చట్టాలను చట్టబండలుగా మారుస్తున్న పొలిటికల్ రౌడీలు: గోగులమూడి రాజు



పెనమలూరు ప్రజా పాలన ప్రతినిధి: దళితులను నీచంగా సంబోధిస్తూ మాట్లాడిన ఎన్నారై పంచ్ ప్రభాకర్ రెడ్డి పై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని పివి రావు మాల మహానాడు ఉమ్మడి కృష్ణ జిల్లా అధ్యక్షులు గోగులమూడి రాజు రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. శనివారం స్థానిక కార్యాలయంలో విలేకరుల సమావేశం నిర్వహించారు ఆ సంఘం ఉమ్మడి కృష్ణాజిల్లా అధ్యక్షులు గోగులమూడి రాజు మాట్లాడుతూ ఎస్సీ ఎస్టీ చట్టాన్నినిర్వీరం చేసే కుట్ర జరుగుతోందని కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు అనుసరిస్తున్న విధానాలు ఇందుకు తార్కాణం. డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ రాసిన రాజ్యాంగం ఆంధ్రప్రదేశ్లో అమలు కాలేదని దళితులపై జరుగుతున్న దాడులే ముఖ్య కారణమని అదేవిధంగా వైయస్సార్ పార్టీ ఎన్నారై పంచ్ ప్రభాకర్ యావత్ దళిత జాతిని అవమానించేలా మాట్లాడిన అతనిపై చర్యలు చేపట్టేందుకు ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి ముందుకు రాకపోవడం దళితుల పట్ల ఆయనకున్న చిత్తశుద్ధి అర్థమవుతుందని అదేవిధంగా రిజర్వేషన్ల ద్వారా రాజకీయ పార్టీలలో వివిధ పదవులు అనుభవిస్తున్న ఎందరో దళిత నేతలు మాట్లాడేందుకు నోరు రాకపోవడం సిగ్గుచేటని, మీ మౌనం దళిత జాతి మనుగడకే ప్రశ్నార్థకంగా మారుతుందని దళిత ప్రజాప్రతినిధులందరూ ఏకమై ముకుమ్మడిగా దళిత జాతికి జరుగుతున్న అన్యాయంపై గళం విప్పాలని పదవులు శాశ్వతం కాదని అదేవిధంగా ఒక దళిత యువకుడిని చంపి డోర్ డెలివరీ చేసిన అనంత బాబు పై వైయస్సార్ పార్టీ ఎటువంటి చర్యలు తీసుకోకపోవడం, వైయస్సార్ పార్టీ మరింతమందిని దళితులపై దాడులు చేయడానికి ప్రోత్సహిస్తుందని అదేవిధంగా ఏపీలో పోలీసు వ్యవస్థ నిర్వీర్యం అయిపోయిందని బాధితుల పైన కేసులు పెడుతూ ప్రజాస్వామ్యాన్ని అపహాస్యం చేస్తున్నారని మండిపడ్డారు. దళిత ప్రజాప్రతినిధులారా ఒకసారి ఆలోచించండి,జాతి మనుగడ కోల్పోయే ప్రమాదాన్ని నివారించండి. ఆర్థిక వనరులను దెబ్బ కొడుతూ దౌర్జన్యంగా భూములు లాక్కుంటున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. దళితుల పైన భూకబ్జాలు, దాడులు, మానభంగాలు జరుగుతున్న ముఖ్యమంత్రి నోరు మెదకపోవడం విస్మయానికి గురి చేస్తుందని ఆవేదన వ్యక్తం చేశారు. తప్పు చేస్తే ఈ ప్రభుత్వంలో ఏమి కాదని అనుకుంటున్నారని ఇలాంటి పాలన వల్ల సామాన్య ప్రజలకి ఇబ్బంది అని గుర్తు చేశారు. డబ్బు, రాజకీయ అండ ఉంటే ఏమైనా చేయవచ్చని భావన నేటి నేతలు అవగతం చేసుకున్నారని చట్టాలు పదును చూపించే సమయం ఆసన్నమైందని చట్ట వ్యతిరేక కార్యక్రమాలకు పాల్పడుతున్న నేరగాలపై కఠినంగా వ్యవహరించే న్యాయస్థానాలు జోక్యం చేసుకోవాల్సి ఉందని దళిత జాతిని అవమానకరంగా మాట్లాడిన ప్రభాకర్ అనే క్రూర మృగాన్ని చట్టపరమైన చర్యలు తీసుకోకపోతే రాష్ట్ర వ్యాప్తంగా ఉన్న దళిత సంఘాలన్నీ ఏకమై ముఖ్యమంత్రి నివాసాన్ని ముట్టడించడానికైనా వెనకాడ భోమని రాష్ట్ర ప్రభుత్వాన్ని హెచ్చరించారు. ఈకార్యక్రమంలో రాష్ట్ర కార్యదర్శి వర్రె చిట్టిబాబు, గన్నవరం నియోజకవర్గ అధ్యక్షుడు సరిహద్దు ఆథోనీ. తదితరులు పాల్గొన్నారు.

# అంబటి ఆశయాలను కొనసాగిస్తాం: సంస్మరణ సభలో వక్తలు ఏపీయూడబ్ల్యూజే నాయకులు



విజయవాడ ప్రజా పాలన ప్రతినిధి: జర్నలిస్టుల హక్కుల కోసం అలుపెరుగని పోరాటాలు చేసి హక్కుల సాధనే తన లక్ష్యంగా చేసుకుని అందరికీ ఆదర్శ ప్రాయుడైన కీర్తిశేషులు అంబటి ఆంజనేయులు గారి ఆశయ సాధన కోసం పనిచేస్తామని ఏపీయూడబ్ల్యూజే గుంటూరు జిల్లా నాయకులు పేర్కొన్నారు. శనివారం గుంటూరులోని ఎస్ హెచ్ ఓ కార్యాలయంలో అంబటి సంస్మరణ సభ జరిగింది. ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా పలువురు మాట్లాడుతూ ఆదర్శ జర్నలిస్టులుగా కొనసాగిన ఆయన జీవన ప్రయాణం, ఆంధ్రప్రదేశ్ యూనియన్ ఆఫ్ వర్కింగ్ జర్నలిస్ట్స్ , ఇండియన్ జర్నలిస్ట్ యూనియన్ , ఉద్యమాలలో కీలకపాత్ర పోషించి అనేక ఉద్యమ పోరాటాలకు ఊపిరి పోసిన అంబటి జర్నలిస్టు హృదయాల్లో చిరుస్థాయిగా నిలిచిపోతారన్నారు.భౌతికంగా మనకు దూరమైన నైతికంగా మాత్రం మనతోనే ఉన్నారని, ఆయన లక్ష్యాలను, ఆశయ సాధన నెరవేర్చడం కోసం పని చేస్తామని తెలిపారు. అంబటి జర్నలిస్టులకు చేసిన సేవలను కొనియాడారు. నాలుగు దశాబ్దాలకు పైగా గుంటూరు జిల్లాతో ఉన్న ఎడరాని సంబంధాన్ని జీవితంలో ఎన్నటికీ మరువలేని దంటు వక్తలు కొన్ని ఉదాహరణ చెప్పారు. ఈ కార్యక్రమంలో గుంటూరు జిల్లా అధ్యక్షులు ఎస్ ఎన్ మీరా,కార్యదర్శి రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు పి భక్తవత్సల రావు, రాష్ట్ర ఎలక్ట్రానిక్ మీడియా అధ్యక్షులు ఏచూరి శివ , ఐ జే యూ సభ్యులు గిరిధర్ కుమార్, ఓ మార్కండేయులు, విజయవాడ ప్రెస్ క్లబ్ అధ్యక్షులు నిమ్మ రాజు చలపతిరావు, జిల్లా ఎలక్ట్రానిక్ మీడియా అధ్యక్షులు సునీల్ సందీప్, ఆర్గనైజింగ్ సెక్రటరీ కె రాంబాబు, కోశాధికారి ఫణీంద్ర కుమార్, గుంటూరు జిల్లా కమిటీ సభ్యులు షేక్ రాజా సాహెబ్, షేక్ షరీఫ్, శ్రీనివాసరావు కోడి రెక్క కోటిరత్నం , కే జయరాజు,పరస్యం నాయక్, షేక్ ఆసిఫ్ ,, శర్మ,కార్తీక్, సుజి బాబు, వెంకయ్య, డాక్టర్ సేవా కుమార్, ఏస్ రవికుమార్, బొల్లి ముంత కృష్ణ మాస్టర్, పవన్ నాయుడు, నాగూర్ తదితరులు పాల్గొన్నారు.

## సెహ్ భాష్.., తహసీల్దార్ ప్రభాకరరావు



చీరాల, జూలై 08, ప్రజాపాలన : ఏడాది కాలంలో.., ఎన్నో అవరోధాలను అధిరోహించి.., అస్తవ్యస్తంగా ఉన్న చీరాల మండల రెవెన్యూ వ్యవస్థను ప్రక్షాళన చేసి, సక్రమమైన గాడిన పెట్టి, చీరాలను ప్రకాశింపజేసిన ప్రభాకర్ రావును, సెహ్ భాష్ అనటంలో అతిశయోక్తి లేదు. రాజకీయ వివాదాస్పద కేంద్రంగా మారిన, చీరాలలో తహసిల్దార్ గా బాధ్యతలు స్వీకరించేందుకు, అధిక శాతం అధికారులు ముందుకు రాక పోవడం ఆశ్చర్యమేమీ కాదు. వచ్చిన అధికారులు సైతం, ఎప్పుడు తమని తాము బదిలీ చేయించుకుందామా అని, ఆలోచిస్తారంటే చీరాల లో పరిస్థితిని ఇట్టే అర్థం చేసుకోవచ్చు. అటువంటి చీరాలలో ఏడాది క్రితం తహసిల్దార్‌గా, బాధ్యతలు స్వీకరించిన జీవిగుంట ప్రభాకరరావు, రెవెన్యూ వ్యవస్థ పై ప్రజలలో నమ్మకం మరింత పెరిగేలా చేశారు. కత్తి మీద సాము లాంటి చీరాల ప్రాంతంలో, ఎంతో విజయవంతంగా ఏడాది కాలం పూర్తిచేసుకుని, రాజకీయ పార్టీలకతీతంగా అటు రాజకీయ ప్రముఖులు, నాయకులచే, ఇటు అన్ని రంగాల ప్రముఖులచే ప్రశంసలు అందుకున్నారు. తహసిల్దార్ గా ప్రభాకర్‌రావు బాధ్యతలు చేపట్టి ఏడాది పూర్తయిన సందర్భంగా, పెద్ద సంఖ్యలో శుభాకాంక్షలు వెల్లు వెత్తడం దీనికి నిదర్శనం. రెవిన్యూ కార్యాలయ సిబ్బంది కేక్ కట్ చేయించి, శుభాకాంక్షలు తెలియజేయగా, రాజకీయ, ఇతర రంగాల ప్రముఖులు స్వయంగా రెవిన్యూ కార్యాలయం వచ్చి, పుష్ప గుచ్ఛాలు అందజేసి, ప్రభాకరరావు ను అభినందించి, శుభాకాంక్షలు తెలియజేయడం విశేషం. రెవిన్యూ ఉద్యోగుల జిల్లా అధ్యక్ష పదవి వచ్చినా, చీరాలను గాడిలో పెట్టడమే లక్ష్యంగా, తృణప్రాయంగా పదవిని సైతం వదిలేసిన వ్యక్తిత్వం ప్రభాకర్ రావు సొంతం. ఉన్నతాధికారుల ఒత్తిడి మేరకు, చినగంజాం మండలం ఇన్చార్జి తహసీల్దార్ గా, కొంతకాలం బాధ్యతలు నిర్వర్తిస్తూ కూడా,చీరాల పరిస్థితులను చక్కదిద్దడం కోసం, ఆయన చేసిన కృషి ప్రశంసనీయం. ఎన్నో అవార్డులను, ప్రశంసా పత్రాలను పొం దినా, రెవెన్యూ పరమైన సేవలను, అవినీతి లేకుండా, జాప్యం చేయకుండా, సకాలంలో, సక్రమంగా అర్హులైన ప్రజలందరికీ అందించగలి గితే చాలు, అదే తన లక్ష్యం అంటూ, అత్యంత నిరాడంబరంగా వ్యవహరించటం, ఆయన వ్యక్తిత్వానికి నిదర్శనం.

## వైసిపి ఇన్చార్జ్ వెంకటేష్ ఆధ్వర్యంలో ఘనంగా వైఎస్ జయంతి వేడుకలు



చీరాల, జూలై 08, ప్రజాపాలన : వైఎస్ఆర్సిపి చీరాల నియోజకవర్గ ఇన్చార్జి కరణం వెంకటేష్ బాబు ఆధ్వర్యంలో, ఆ పార్టీ నాయకులు చీరాల గడియార స్తంభం సెంటర్లో, దివంగత ముఖ్యమంత్రి డాక్టర్ వైఎస్ రాజశేఖర్ రెడ్డి జయంతి వేడుకలను, అత్యంత ఘనంగా నిర్వహించారు. దివంగత సీఎం వైఎస్ 74వ జయంతి సందర్భం గా, స్థానిక గడియార స్థంభం సెంటర్లోని, వై ఎస్ విగ్రహానికి పూలమాలలు వేసి, ఘనంగా నివాళులర్పించారు. తొలుత వైఎస్ విగ్రహానికి పాలాభిషేకం చేశారు. భారీ కేక్ కటింగ్ చేసి అందరికీ పంచిపెట్టారు.కేక్ కటింగ్ అనంతరం, చీరాల గవర్నమెంట్ హాస్పటల్లో గైనిక్ వార్డులో బాలింతలకు, వైసిపి చీరాల ఇంచార్జీ కరణం వెంక టేష్ పండ్లు పంపిణీ చేశారు. కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్, వైస్ ఛైర్మన్లు, కార్పొరేషన్ డైరెక్టర్లు, ఎంపీపీలు, జెడ్పీటీసీలు, వైస్ ఎంపీపీలు, ఎంపీటీసీలు, సర్పంచులు, మున్సిపల్ కౌన్సిలర్లు, వార్డు ఇంచార్జీలు, వైఎస్ఆర్సీపీ నాయకులు, కార్యకర్తలు, ప్రజలు తదితరు లు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## స్వయం సహాయక సంఘాలకు చెక్కు అందజేత



చీరాల,జూలై 08, ప్రజాపాలన : చీరాల మున్సిపల్ కార్యాలయంలో, మెప్మా సంఘాలకు, బ్యాంక్ లింకేజి 27 గ్రూప్ లకి, స్వయం సహాయక సంఘాల కింద, మంజూరైన బ్యాంక్ రుణాల, 3 కోట్ల 37 లక్షల రూపాయల చెక్కును, వైఎస్సా ర్ కాంగ్రెస్ పార్టీ చీరాల నియోజకవర్గ ఇంచార్జ్ కరణం వెంకటేష్ చేతుల మీదుగా అందజేశారు. తొలుత దివం గత ముఖ్యమంత్రి డాక్టర్ వైయస్ రాజశేఖర్ రెడ్డి 74 వ జయంతిని పురస్కరించుకొని,వారి విగ్రహానికి పూలమాల వేసి, ఘనంగా నివాళు లర్పించారు.కార్యక్రమంలో మునిసిపల్ చైర్మన్ జంజనం.శ్రీనివాసరావు, మెప్మా సిఎంఎం సుబ్రహ్మణ్యం, సి.ఓ లు, ఆర్పీలు తదితరులు పాల్గొన్నారు.

## జి.పి.యస్ కాదు ఓ.పి.యస్ కావాలి... ఎపిటిఎఫ్ (1938) డిమాండ్






గుంటూరు: ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్రంలోని ఉపాధ్యాయులు, ఉద్యోగులకు పాత పెంక్షన్ విధానము ను కొనసాగించాలనీ ఆంధ్ర ప్రదేశ్ టీచర్స్ ఫెడరేషన్ గుంటూరు జిల్లా ప్రధాన కార్యదర్శి మేకల సుబ్బారావు ప్రభుత్వాన్ని కోరారు. గుంటూరు కలెక్టర్ కార్యాలయం ముందు సి.పి.యస్ ప్రతిఘటన ధర్న జరిగింది. ఈ ధర్నాలో సి.పి.యస్ సంఘాలు తో పాటు ఎపిటిఎఫ్ నాయుకులు సాయన్న,సీనియర్ నాయుకులు సూర్య ప్రకాష్ రావు ,పి రమేష్, ఓ.నాగార్జున తదితరులు పాల్గొన్నారు. మేకల సుబ్బారావు ప్రదాన కార్యదర్శి గుంటూరు

## ఈనెల 9 న భూమిలేని రైతుల సామాజిక ఆర్థిక సర్వే విడుదల..

విజయవాడ, ప్రజా పాలన– జులై 8:– పండిత్ దీన్ దయాల్ ఉపాధ్యాయ ప్రవచించిన “ఏకాత్మత మానవ వాదమును” విజయవాడలో ఆమోదించి 58 సంవత్సరములు పూర్తయిన సందర్భంగా ఈనెల తొమ్మిదో తేదీ ఆదివారం విజయవాడలోని ఐలాపురం కన్వెన్షన్ సెంటర్ లో “శ్రీ గోపాలరావు ఠాగూర్ స్మారక సమితి” ఆధ్వర్యంలో ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో భూమిలేని రైతు కూలీల సామాజిక ఆర్థిక సర్వే విడుదల జరుగుతుంది. ఈ కార్యక్రమంలో ఏపీ మాజీ చీఫ్ సెక్రటరీ ఐ వై ఆర్ కృష్ణారావు, ఎమ్మెల్సీ, మాజీ మంత్రి డొక్కా మాణిక్య వరప్రసాద్, సామాజిక ఉద్యమ నేత జూపూడి హైమావతి, విద్యా భారతి జాతీయ అధ్యక్షులు దూసి రామకృష్ణ, సామాజిక సమరసత జాతీయ కన్వీనర్ శ్యాం ప్రసాద్, విక్రమ సింహపురి విశ్వవిద్యాలయం అసోసియేట్ ప్రొఫెసర్ డాక్టర్ పద్మరాజు సుబ్బరాజు పాల్గొంటారు. భూమిలేని రైతులను అత్యంత పేదలుగా గుర్తించి వారి అభివృద్ధికి కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు ప్రత్యేక విధానాలను రూపొందించడంతోపాటు రైతులు, రైతు కూలీల సమిష్టి కృషి వలన వ్యవసాయ అభివృద్ధి జరుగుతుందని విశ్వసిస్తున్నామని శ్యాం ప్రసాద్ తెలిపారు.


## ఘనంగా మహానేత వైఎస్సార్ జయంతి వేడుకలు



తిరుపతి జిల్లా, పాకాల మండలం, ప్రజాపాలన న్యూస్: బడుగు, బలహీన వర్గాల ఆశాజ్యోతి ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ ప్రజల గుండె చప్పుడుగా నిలిచిన దివంగత మాజీ ముఖ్యమంత్రి, మహానేత డాక్టర్ వైఎస్ రాజశేఖర్ రెడ్డి జోహార్ అంటూ చంద్రగిరి వైఎస్ఆర్సీపీ 2024 ఎమ్మెల్యే అభ్యర్థి చెవిరెడ్డి మోహిత్ రెడ్డి నివాళులు అర్పించారు. మహానేత 74వ జయంతి సందర్భంగా శనివారం పాకాల మండలం, దామలచెరువు సంత గేటు వద్ద ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. చంద్రగిరిలో కూడా జయంతి వేడుకలు ఘనంగా జరిగాయి. అనంతరం ప్రజలు, వైఎస్ఆర్సీపీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు నడుమ మోహిత్ రెడ్డి కేక్ కట్ చేశారు. పేద ప్రజలకు అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. మోహిత్ రెడ్డి స్వయంగా వడ్డించారు. మహానేత సేవలను గుర్తు చేసుకున్నారు. ఈ సందర్భంగా మోహిత్ రెడ్డి మాట్లాడుతూ.. మహానేత తనయుడిగా సీఎం వైఎస్ జగన్మోహన్ రెడ్డి జనరంజక పాలన కొనసాగిస్తున్నారని కొనియాడారు. ప్రజాసేవే పరమావధిగా.. రాజన్న బాటలో వైఎస్ జగనన్న సంక్షేమ రాజ్యం అమలు చేస్తున్నారని తెలిపారు. తండ్రి ఆశయ సాధనకు అహర్నిశలు కృషి చేస్తున్నారని వెల్లడించారు. నాడు వైఎస్సార్ సంక్షేమ పథకాల అమలుతో ప్రజల గుండెల్లో చెరగని ముద్ర వేసుకున్నారని తెలిపారు. సుదీర్ఘ పాదయాత్ర ద్వారా ప్రజల కష్టాలు తెలుసుకొని ఆ కష్టాలను తీర్చే సంక్షేమ పథకాలను రూపుదిద్దారని పేర్కొన్నారు. ఆయన ప్రవేశ పెట్టిన ఆరోగ్య శ్రీ నుంచి 108 వరకు, ఫీజు రీయింబర్స్మెంట్ నుంచి రుణ మాఫీ వరకు అనేక సంక్షేమ పథకాలను అమలు చేశారన్నారు. రాజకీయాల్లో విశ్వసనీయతకు సరికొత్త అర్థం చెప్పిన మహనీయులని ప్రశంసించారు. నేటి యువతకు వైఎస్సార్ పాలన స్ఫూర్తిదాయకమని స్పష్టం చేశారు. రైతు బాగుంటే దేశం బాగుంటుందని బలంగా నమ్మిన వైఎస్సార్ రైతు రాజ్యాన్ని నెలకొల్పారన్నారు. ప్రజాకాంక్షలను తీర్చడంలో ఎన్ని అడ్డంకులు ఎదురైనా చెరగని నవ్వుతో భావితరాల ఉజ్వల భవిష్యత్తుకు బాటలు వేశారన్నారు. ఈ కార్యక్రమంలో వైఎస్ఆర్సీపీ నాయకులు, పార్టీ కార్యకర్తలు, అభిమానులు, ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## వెనిగండ్ల ఫౌండేషన్ ఆధ్వర్యంలో జాబ్ మేళా

### వంద ఉద్యోగాల కలపనే ధ్యేయంగా జాబ్ మేళా నిర్వహణ



గుడివాడ,ప్రజాపాలన ప్రతినిధి: వెనిగండ్ల పౌండేషన్ ఆద్వర్యంలో నిర్వహించిన జాబ్ మేళాకు విశేష స్పందన లభించింది. వెనిగండ్ల పౌండేషన్ అధినేత, తెలుగు దేశం పార్టీ నాయకులు వెనిగండ్ల రాము గారి చొరవతో హైదరాబాదుకు చెందిన హెటిరో సంస్థ గుడివాడలో జాబ్ మేళా నిర్వహించింది. చదువుకుని ఉద్యోగంలేని నిరుద్యోగులు పెద్ద ఎత్తున ఈ జాబ్ మేళాలో పాల్గొన్నారు. హెటిరో సంస్థ వివిధ విభాగాలలో సుమారు వంద ఉద్యోగాలను భర్తీ చేసుకునేందుకు ఈ జాబ్ మేళ నిర్వహించింది. 123 మంది అభ్యర్ధులు జాబ్ మేళలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా వెనిగండ్ల పౌండేషన్ ప్రతినిధి పెద్దు శ్రీకాంత్ మాట్లాడుతూ చదువుకున్న ప్రతి ఒక్కరూ ఉద్యోగం చేయాలన్నదే వెనిగండ్ల రాముగారి ఆశయం అని అన్నారు. చదువుకు తగ్గ ఉద్యోగాలు రాక గుడివాడ యువత పడుతున్న అవస్థను చూసి వెనిగండ్ల రాముగారు చెలించిపోయారని తెలిపారు. అప్పటి నుంచి చదువుకున్న యువతకు వారి అర్హతకు తగిని ఉద్యోగాలు కల్పించాలని ఆయనకున్న పరిచయాలో వివిధ కంపెనీల అధినేతలతో మాట్లాడి గుడివాడలో జాబ్ మేళాలు నిర్వహిస్తున్నారని పేర్కొన్నారు. ఇప్పటికి సుమారు 1500 మందికి ఉద్యోగాలు కల్పించటం జరిగిందని అన్నారు. జాబ్ మేళా అనేది నిరంతర ప్రక్రియ అని చదువుకున్న నిరుద్యోగిగా ఉన్న ప్రతి ఒక్కరికి వారి చదువుకు తగిన ఉద్యోగం కల్పించేంత వరకు ఇది కొనసాగుతుందని స్పష్టం చేశారు. వెనిగండ్ల రాము గారి సోదరుడు వెనిగండ్ల రామకృష్ణ మాట్టాడుతూ ప్రతి ఒక్కరికి ఉద్యోగం కల్పించాలన్న ఉద్దేశంతోనే జాబ్ మేళా నిర్వహించటం జరిగిందని అన్నారు. తమ అంచనాలకు తగిని విధంగానే నిరుద్యోగులు జాబ్ మేళాకు హాజరు అవుతున్నారని తెలిపారు. జాబ్ మేళాకు హాజరు అయిన కావ్యశ్రీ మాట్లాడుతూ చదువు పూర్తి చేసుకుని రెండేళ్ళు అయ్యిందని ఉద్యోగావకాశాలు లేక ఇబ్బంది పడుతున్నామని అన్నారు. వెనిగండ్ల రాముగారు జాబ్ మేళా నిర్వహిస్తున్నారన్న విషయం తెలుసుకుని ఇంటర్వ్యూకు హాజరు అయ్యానని తెలిపారు. ఇటువంటి జాబ్ మేళాలు తనలాంటి నిరుద్యోగులకు ఎంతగానో ఉపయోగకరమని పేర్కొన్నారు. వెనిగండ్ల రాముగారికి కావ్యశ్రీ నిరుద్యోగులందరి తరుపున ధన్యవాదాలు తెలిపారు.....

## జాతీయ విద్యా విధానం 2020 అమలులో స్కూల్ ఆఫ్ ప్లానింగ్ అండ్ ఆర్కిటెక్చర్ విజయవాడ ముందంజ

### డైరెక్టర్ డాక్టరు రమేష్ సిరికొండ వెల్లడి

విజయవాడ పశ్చిమ ప్రజా పాలన ప్రతినిధి జులై 6 : భారత ప్రభుత్వ విద్యా మంత్రిత్వ శాఖ ఆధ్వర్యంలో జాతీయ ప్రాముఖ్యత కలిగిన స్కూల్ ఆఫ్ ప్లానింగ్ అండ్ ఆర్కిటెక్చర్ (ఎస్పీ) విజయవాడ జాతీయ విద్యా విధానం (ఎన్ ఈపీ) 2020 అమలులో ముందంజలో ఉందని డైరెక్టర్ డాక్టర్ రమేష్ సిరికొండ వెల్లడించారు. ఈ సందర్భంగా విజయవాడ స్కూలు కార్యాలయంలో గురువారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన ఈ సంస్థ ప్రాధాన్యతను వివరించారు. దార్శనిక నాయకత్వంతో, ఎస్ ఏ ఎ విజయవాడ ఎన్ పి 2020 లో పేర్కొన్న పరివర్తనాత్మక దార్శనికతతో తన విద్యా పద్ధతులను అనుసంధానించడానికి గణనీయమైన చర్యలను ఈ సంస్థ చేపట్టిందన్నారు. భారత ప్రభుత్వం ప్రవేశ పెట్టిన ఎన్ఎస్ఈపి 2020, విద్యా వ్యవస్థలో విప్లవాత్మక మార్పులు తీసుకురావడం, సమగ్ర అభివృద్ధి, ఇంటర్ డిసిప్లినరీ లెర్నింగ్, ఇన్నోవేషన్ మరియు గ్లోబల్ కాంపిటీటివ్నెన్ను ప్రోత్సహించడం లక్ష్యంగా పెట్టుకుందన్నారు. ఈ పరివర్తన విధానం యొక్క ప్రాముఖ్యతను గుర్తించిన ఎస్ పి ఏ విజయవాడ, దీనిని సమర్ధవంతంగా అమలు చేయడానికి అనేక చర్యలు తీసుకుంది. సుస్థిర వాస్తుశిల్పం, పట్టణ ప్రణాళిక, వారసత్వ పరిరక్షణ వంటి జాతీయ, అంతర్జాతీయ ప్రాముఖ్యత కలిగిన రంగాలపై దృష్టి సారించి పరిశోధన, అభివృద్ధి కార్యకలాపాల్లో “కూడా ఎస్ పి ఎ విజయవాడ చురుగ్గా పాల్గొంటోందని పరిశ్రమ భాగస్వాములు, ప్రభుత్వ సంస్థలు మరియు అంతర్జాతీయ సంస్థలతో సహకారం ద్వారా, ఎస్ పి ఎ విజయవాడ అత్యాధునిక పరిశోధనలను సులభతరం చేస్తోందన్నారు. ఆవిష్కరణలను ప్రోత్సహిస్తోందని మరియు దేశ సామాజిక–ఆర్థిక అభివృద్ధికి దోహదపడుతోందని డైరెక్టర్ డాక్టరు రమేష్ సిరికొండ ఈ విలేకరుల సమావేశంలో కులషన్ గా వివరించారు.

## మొక్కలు నాటి వైఎస్ కు ఘన నివాళి



వేటపాలెం , జూలై 08, ప్రజాపాలన : దివంగత ముఖ్యమంత్రి డాక్టర్ వైయస్ రాజశేఖర్ రెడ్డి జయంతి సందర్భంగా, ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర జీవవైవిధ్య మండలి గుంటూరు వారి సౌజన్యంతో, ప్రొటెక్ట్ ఎన్జీవో సంస్థ నిర్వహణలో, వేటపాలెం మండల పరిధిలోని, లక్ష్మీపురం సీతారామ రాజు కాలనీలో, మొక్కలు నాటి, వైఎస్.కు ఘన నివాళి అర్పించారు. ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర జీవవైవిధ్య మండలి గుంటూరు చైర్మన్ డాక్టర్ బి ఎం కె రెడ్డి, మెంబర్ సెక్రటరీ డాక్టర్ గోపీనాథ్ ల ఆదేశాల మేరకు, వైయస్ జయంతి సందర్భంగా, రోడ్ల కిరువైపులా 25 మొక్కలు నాటామ ని, ప్రొటెక్ట్ ఎన్జీవోసంస్థ సెక్రటరీ శవనం.చంద్రారెడ్డి తెలిపారు. ముఖ్యఅతిథిగా డిస్టిక్ ఫారెస్ట్ ఆఫీసర్ ఎల్. భీమయ్య, విశిష్ట అతిథిగా చీరా ల మున్సిపల్ కమిషనర్ రామచంద్రారెడ్డి లు హాజరై మాట్లాడుతూ, జీవవైవిధ్యాన్ని పెంపొందించి, మానవ మనుగడకు దోహదపడేలా చెట్ల ను సంరక్షించాలని, మొక్కలు నాటాలని, నాటిన మొక్కలకు ట్రీ గార్డ్స్ ఏర్పాటు చేయాలని అన్నారు. కార్యక్రమంలో మండల వ్యవసాయ శాఖ అధికారి ఐ.కాశీ విశ్వనాథ్, పంచాయతీ సెక్రెటరీ పూర్ణిమ, మాజీ సర్పం చ్ జంగిలి. వెంకట రామారావు, బుజ్జమ్మ, బాబు, కర్ర వెంకటేశ్వ ర్లు బయోడైవర్సి టీ మేనేజ్మెంట్ కమిటీ సభ్యులు ఎం.భరణి, ప్రొటెక్ట్ సంస్థ కార్యకర్తలు నాగూరా, దయామణి, మయూరి, గ్రామస్తులు, పంచాయతీ సిబ్బంది పాల్గొన్నారు.

## ఏపి కాపు టీచర్స్ వెల్ఫేర్ అసోసియేషన్ ప్రధమ కార్యవర్గ సమావేశం



గుంటూరు, ప్రజాపాలన ప్రతినిధి: ఆంధ్ర ప్రదేశ్ కాపు టీచర్స్ వెల్ఫేర్ అసోసియేషన్ వ్యవస్థాపకులు కొల్లా నారాయణరావు మాట్లాడుతూ ఆంధ్రప్రదేశ్లోని 26 జిల్లాల్లో సంస్థను శాఖలుగా ఏర్పాటు చేసి సమాజం కులం కోసం కాదు కులం సమాజం కోసం అనే నినాదంతో ఉపాధ్యాయులను ఏకతాటిపై తీసుకువచ్చి ఉపాధ్యాయ సంక్షేమం ఐక్యత కోసం కృషి చేయుట జరుగుతుందని అన్నారు రాష్ట్రవ్యాప్తంగా పేద విద్యార్థులకు స్కాలర్షిప్ల అందజేయడం మెరుగైన విద్యను అందించే విషయంలో సంస్థ కృషి చేస్తుందని ఉపాధ్యాయుల విద్యార్థుల అభ్యున్నతి కోసం సమిష్టిగా కృషి చేయడం జరుగుతుందని అన్నారు. ఈ కార్యక్రమంలో డెమోక్రటిక్ పి ఆర్ టి యు వ్యవస్థాపక అధ్యక్షులు డాక్టర్ డి శ్రీను టిడిపి జేఏసీ కన్వీనర్ దాసరి రాము వైస్ ప్రెసిడెంట్ రమేష్ ట్రెజరర్ మాధవరావు రాష్ట్ర నాయకులు రమేష్ కేశవ సాయి బాపట్ల జిల్లా శాఖ అధ్యక్షురాలు అమీర్ శెట్టి రమాదేవి గురజాల శ్రీనివాసరావు రాష్ట్ర నలుమూలల నుండి ఆయా జిల్లా నాయకులు కార్యక్రమంలో పాల్గొన్నారు




## ఇంటింటికీ రక్షిత మంచినీరు తెలుగుదేశం పార్టీ తోనే సాధ్యం.. కొప్పాక జవహర్



ప్రజాపాలన ప్రతినిధి కొవ్వూరు: తూర్పు గోదావరి జిల్లా కొవ్వూరునియోజకవర్గం, తాళ్లపూడి మండలం పెద్దేవం గ్రామములో ఐదు కోట్ల ఆంధ్రుల భవిష్యత్తుకు గ్యారెంటీ ఇస్తూ తెలుగుదేశం పార్టీ హామీలుగా ఇస్తున్న పథకాలను కొవ్వూరు నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ ఎమ్.ఎల్.ఏ అభ్యర్థి ఆశావాహులు కొప్పాక జవహర్ విజయానంద కుమార్ గ్రామ ప్రజలకు వివరించుట జరిగింది. స్వచ్ఛమైన త్రాగునీరు ప్రజల ప్రాథమిక హక్కు. రక్షిత మంచినీరు లేక ప్రజలు రోగాల భారినపడి వైద్యం కరువై ఆర్థిక స్వావలంబన కోల్పోతున్నారు. ఎన్టీఆర్ సుజల స్రవంతి పథకంతో ఇంటింటికీ స్వచ్ఛమైన త్రాగునీరు అందించడానికి 2014లో తెలుగుదేశం ప్రభుత్వం నడుము కట్టింది. 2 రూపాయలకే 20 లీటర్లు స్వచ్ఛమైన నీరు అందించినది. జగన్ రెడ్డి ప్రభుత్వం చేతగాని తనంతో రాష్ట్రంలో 31 లక్షల పేద,బడుగు, బలహీన వర్గాల కుటుంబాలు పరిశుభ్రమైన త్రాగునీరు కోసం రోడ్లపై బిందెలు పట్టుకొని అడుక్కోవలసిన పరిస్థితి దాపురించింది. జగన్ రెడ్డి తీవ్ర నిర్లక్ష్యాలను గమనించిన చంద్రబాబు సామాన్యుని శ్రేయస్సు కోరి ఇంటింటికీ రక్షిత మంచినీరు అందిస్తామని హామీ ఇచ్చారు.. ఈ కార్యక్రమంలో గ్రామ తెలుగుదేశం పార్టీ పెద్దలు కార్యకర్తలు, ప్రజలు పాల్గొనడం జరిగింది.



జాతీయ తెలుగు దినపత్రిక
ప్రజాపాలన
సంపాదకీయం
ఆదివారం 09, జులై 2023

# అమరావతి రైతుల ఆందోళన అపూర్వం

1300రోజులు, కాలగమనంలో ఈ కాలం పెద్దది కాకపోవచ్చు. కాని ఒక చిన్న ప్రాంతంలో.. సమాజంలో ఒక వర్గంగా వున్న రైతుల ఆందోళన నేపథ్యంలో చెప్పాలంటే ఇది సుదీర్ఘకాలమే. మన దేశ చరిత్రలో స్వాతంత్ర్య పోరాటం మినహా సుదీర్ఘంగా జరిగిన ఆందోళనలు, ఉద్యమాలు లేవు. ఐదారేళ్లు జరిగాయని చెప్పుకొనే వామపక్ష సాయుధ పోరాటాలు కూడా వారు చెప్పే పోరాట కాలం సాంకేతికమే కాని ఆచరణలో నిజం కాదు. పైగా ఒకదాని తర్వాత ఒకటిగా ప్రాంతాలు మారాయి. ఢిల్లీ రైతుల ఆందోళన, నల్ల చట్టాలపై సాగిన ఉద్యమం ఇంకా అక్కడక్కడా జరిగిన, జరుగుతున్న ఉద్యమాలకు బలమైన పార్టీలు, సంఘటిత సంఘాలు దన్నుగా ఉన్నాయి. కాని రాష్ట్ర ప్రయోజనాల కోసం ప్రభుత్వాన్ని నమ్మి, ఒక్క రూపాయి తీసుకోకుండా 34,585 ఎకరాల పొలం రాజధాని కోసం ఇచ్చిన 28,578 మంది రైతులు, వారి కుటుంబసభ్యులు ముఖ్యంగా స్త్రీలు చేస్తున్న ఈ ఉద్యమానికి అలాంటి దన్ను లేదు. బలమైన పాలనా యంత్రాంగాన్ని, పోలీసు నిర్బంధాన్ని, గండాల్ని, గూండాల్ని, అసత్య ఆరోపణల్ని ఎదుర్కొంటూ ఒంటరిపోరాటం చేస్తున్న అమరావతి రైతుల ఆందోళన శ్లాఘనీయం, అపూర్వం. 2014, సెప్టెంబర్ 4న శాసనసభ వేదికగా అప్పటి ముఖ్యమంత్రి చంద్రబాబు తుళ్లూరు, తాడేపల్లి, మంగళగిరి మండలాల్లోని 217 చ.కి.మీ భూభాగంలో రాజధానిని ప్రకటించారు. అప్పటి ప్రతిపక్ష నాయకుడు జగన్మోహన్ రెడ్డితో సహా అన్ని రాజకీయ పార్టీలూ దాన్ని స్వాగతించాయి. తాను ఇక్కడే ఇల్లు కట్టుకుంటున్నానని మరీ జనాన్ని నమ్మించిన జగన్, ముఖ్యమంత్రి అయిన వెంటనే 'మాట తప్పి, మడమ తిప్పి' 2019 డిసెంబర్‌లో మూడు రాజధానుల ప్రకటన చేశారు. ఆనాటి నుంచి రకరకాల పద్ధతుల్లో రైతులు.. ముఖ్యంగా మహిళా రైతులు తమ ఆందోళన కొనసాగిస్తున్నారు. అమరావతికి అనుకూలంగా మాట్లాడుతున్న పార్టీలన్నీ ఆచరణలో వారికి దన్నుగా లేవు. మధ్యలో కొందరు కొన్ని పిల్లిమొగ్గలు వేసినా వైసీపీ మినహా మిగిలిన అందరూ అమరావతిని అంగీకరిస్తున్నారు. అయినా ఉద్యమ కార్యాచరణలో వారి మద్దతు నైతికమే కాని ప్రత్యక్షంగా పెద్ద ఉపయుక్తంగా లేదు. అధికార పార్టీల విషయం పక్కన పెడితే, ఉద్యమ పార్టీల విషయం కూడా భిన్నంగా లేదు. విశాఖ ఉక్కు కార్మికుల ఆందోళనకు మద్దతుగా చేస్తున్న కార్యక్రమాల్లో వందో వంతు కూడా అమరావతి రైతుల కోసం వామపక్షాలు చేయటం లేదు. నక్సల్ గ్రూపులు, హక్కుల సంఘాలు ఈ 1300 రోజుల్లో కంటికి కనపడలేదు. ఈ అంటరానితనాన్ని ఎందుకు పాటిస్తున్నారో ఎర్రజెండాలన్నీ రైతులకు సమాధానం చెప్పాలి. బలమైన అధికార యంత్రాంగం, ప్రభుత్వం రకరకాల అసత్యాల్ని ప్రచారం చేసి అకృత్యాలకు తెగబడింది. పుకార్లు లేవదీశారు. పొలాలు తగలబెట్టారు. రోడ్లు తవ్వించారు. అమరావతి నిర్మాణాన్ని గ్రాఫిక్స్ అన్నారు, వరద ముంపు ప్రాంతం అన్నారు, తుఫాన్ తాకిడికి గురౌతుందన్నారు, ఈ భూమి భవన నిర్మాణానికి పనికి రాదన్నారు, ఇది 'కమ్మ'రావతి అని, 'భ్రమ'రావతి అని, శ్మశానమని, ఎడారి అని, ఇన్‌సైడర్ ట్రేడింగ్ జరిగిందని, రియల్ ఎస్టేట్ వ్యాపారమని నోటికొచ్చినట్టల్లా మాట్లాడారు. ఇందులో కొన్నిటిని నిజమని నమ్మించారు. వీటన్నిటికీ సరైన సమాధానాలతో అవి తప్పుడు ఆరోపణలని రైతులు నిరూపించారు. ఈ సత్య నిరూపణకు ఎక్కువసార్లు న్యాయస్థానాలే వేదికలయ్యాయి. 'కేపిటల్ సిటి' జనాభా 1,03,804. ఉన్న కుటుంబాలు 37,682. ఇందులో ఎస్సీ, ఎస్టీ, బీసీ కులాల జనాభా 67.9 శాతం, మిగిలిన 32 శాతం జనాభాలో రెడ్డి, కమ్మ, కాపు, మైనారిటీలు అంతా కలిపి ఉన్నారు. మరి ఇది 'కమ్మ' ప్రాంతం ఎలా అయిందో ప్రభుత్వ దొరలకు, వారి సమర్థులకు తెలియాలి. ఇంకా ఆశ్చర్యకరమైన విషయం ఏమంటే ఇదే పల్లవి కొందరు మేధావులు, జర్నలిస్టులుగా చెప్పుకోబడే వాళ్లు అందుకొని మిగిలిన ప్రాంతాల్లో జనాన్ని కొంతమేరకైనా నమ్మించగలిగారు. తప్పుడు వాదనల్ని సమర్థవంతంగా ఎదుర్కోవటంలో అమరావతి అనుకూల శక్తులు విఫలమైన మాట వాస్తవం. రాజధాని ప్రాంతంలో చాలా గ్రామాల్లో ఆ కులం కలికానికి కూడా లేదు. ఎస్సీ, ఎస్టీ చట్టం వారి పైనే ప్రయోగించకూడదని కనీస న్యాయ పరిజ్ఞానం ఉన్న ఎవరికైనా తెలుసు. కాని అమరావతి ఎస్సీ రైతులపై ఈ చట్టం ప్రయోగించారు. ఇక్కడ మహా విచిత్రం ఏమిటంటే మంగళగిరి మేజిస్ట్రేటు వీరికి రిమాండ్ విధించగా, ఇంకా విచిత్రంగా గుంటూరు అదనపు జిల్లా జడ్జి వారికి బెయిల్ నిరాకరించారు. ఆ రైతులని హైకోర్టు బెయిల్‌పై విడుదల చేసి సదరు న్యాయమూర్తుల్ని, పోలీసుల్ని మందలించి వదిలి వేయటం... న్యాయవ్యవస్థ డొల్లతనాన్ని తెలియజేస్తుంది. దేశంలో అనేకచోట్ల అనేక అభివృద్ధి పనుల కోసం భూసేకరణ జరిగింది. దీనికోసం లక్షల కోట్ల ధనాన్ని ఆయా సందర్భాలలో ప్రభుత్వాలు వెచ్చించాయి. 2007లో కేవలం పదివేల ఎకరాలు సేకరించటానికి పశ్చిమ బెంగాల్ వామపక్ష ప్రభుత్వం చేసిన ప్రయత్నం బెడిసికొట్టి, దశాబ్దాలుగా పాతుకుపోయిన ఆ ప్రభుత్వాన్ని కూకటివేళ్లతో పెకలించింది. అలాంటిది ఒక్క పైసా వెచ్చించకుండా 34 వేలకు పైగా ఎకరాలు సేకరించడం ఆధునిక ప్రపంచ చరిత్రలోనే జరగలేదు. 'న్యాయస్థానం నుంచి దేవస్థానం' పేరిట తిరుపతికి దక్షిణయాత్ర, 'అమరావతి నుంచి అరసవిల్లి' పేరుతో ఉత్తరయాత్ర చేశారు రైతులు. అయితే ఈ సమస్యకు పరిష్కారం దేవస్థానాల్లో, న్యాయస్థానాల్లో కాకుండా ప్రజాక్షేత్రంలోనే ఉంది. ప్రభుత్వం మారటమే ఈ సమస్యకు పరిష్కారమని తెలుసుకోవాలి. వారి సమర్థక పార్టీలు, శక్తులు కూడా ఈ దృష్టితోనే సమస్య పరిష్కారాన్ని వెదకాలి.

# ఫార్మా పరిశ్రమలు మృత్యు కుహరాలు!

ప్రాణాధార మందులు తయారుచేసే ఫార్మా పరిశ్రమలు...అక్కడ పనిచేసే ఉద్యోగులు, కార్మికుల ప్రాణాలను తోడేసే మృత్యు కుహరాలుగా మారడం దారుణం. యాజమాన్యాల తప్పిదాలు, తనిఖీలు నిర్వహించి ఎప్పటికప్పుడు సమీక్షించాల్సిన పలు విభాగాల అధికార యంత్రాంగం వైఫల్యాలు విలువైన ప్రాణాలను బలిగొంటున్నాయి. అనకాపల్లి జిల్లా అచ్యుతాపురం సెజ్ లోని సాహితీ ఫార్మా ల్యాబ్‌లో చోటుచేసుకున్న తాజా ప్రమాదం ఆరుగురిని బలిగొనడం, మరికొందరు తీవ్రంగా గాయపడటం, మంటలను అదుపుచేసే క్రమంలో అగ్నిమాపక సిబ్బంది ముగ్గురు తీవ్రంగా గాయపడడం బాధాకరం.

రక్షణ లేని జీవితాలు

యాజమాన్యాల నిర్లక్ష్యం, అధికారుల పర్యవేక్షణ లోపం కారణంగా ఉద్యోగులు, కార్మికులు ప్రాణాలు కోల్పోతున్నారు. ముఖ్యంగా ప్రమాదాలకు అధిక కారణంగా నిలిచే రియాక్టర్లు బాంబుల్లా పేలుతున్నాయి. ఇక్కడ నిపుణులైన కార్మికులు పనులు చేయాల్సి ఉండగా కనీస అవగాహన లేని టెంపరరీ, కాంట్రాక్ట్ కార్మికుల చేత పనులు చేయిస్తున్నారు. వారు రియాక్టర్ల ఒత్తిడిని సరైన సమయంలో గుర్తించకపోవడం, కెమికల్ రియాక్షన్‌ను నివారించడంలో విఫలం కావడంతో పేలుళ్లు జరుగుతున్నాయి. పరిశ్రమల్లో ప్రమాదాలు జరిగిన వెంటనే చికిత్స కోసం తరలించేందుకు అంబులెన్స్ లాంటి వాహన సౌకర్యాలు లేక నగరానికి చేరే లోపు మరణించిన ఘటనలు కోకొల్లలు. స్థానికంగా విధులు నిర్వహించే వారిలో అధికంగా స్థానికేతరులే ఉండడంతో వారి తరపున పరిశ్రమల యాజమాన్యాలపై పోరాటం చేసేవారు లేక కార్మికులు తీవ్రంగా నష్టపోతున్నారు.

అనకాపల్లి జిల్లా పరిధిలోనే 2019 నుండి 2023 జులై వరకు జరిగిన 44 ప్రమాదాల్లో 17 మంది మరణించగా, 53 మందికి పైగా క్షతగాత్రులయ్యారు. ఇవన్నీ అధికారికంగా నమోదైన కేసులు కాగా



బయటకురాని సంఘటనలు అనేకం ఉంటాయి. అచ్యుతాపురం సెజ్‌లో బ్రాండిక్స్ సీడ్స్ విభాగంలో 2022 జూన్ 3న, ఆగస్టు 2న విషవాయువు లీకై 500 మందికి పైగా మహిళా కార్మికులు అస్వస్థతకు గురయ్యారు. ఈ ప్రమాదంపై కమిటీ ఇచ్చిన నివేదికను బయటపెట్టలేదు. ఈ ఘటనను నేషనల్ గ్రీన్ ట్రిబ్యునల్ (ఎన్‌జిటి) సుమోటాగా తీసుకొని కార్మికులకు లక్ష రూపాయలు పరిహారం ఇవ్వాలని వెల్లడించింది. దీనిని కూడా ఆ కంపెనీ యాజమాన్యం అమలు చేయడానికి నేటికీ మీనమేషాలు లెక్కిస్తోంది. తమ ప్రాణాలను సైతం పణంగా పెట్టి పనిచేస్తున్న కార్మికులకు రక్షణ కల్పించాల్సిన యాజమాన్యాలు తమ లాభాల కోసం వెంపర్లాడడం కార్మిక ద్రోహం.

పర్యవేక్షణకు నోచుకోని డిపార్టుమెంట్లు పరిశ్రమల్లో ఫ్యాక్టరీ ఇన్‌స్పెక్టర్, పొల్యూషన్ కంట్రోల్ బోర్డు, ఫైర్ డిపార్ట్‌మెంట్, బాయిలర్ ఇన్‌స్పెక్టర్ సంయుక్తంగా తనిఖీలు చేపట్టాల్సి ఉంది. ఎప్పటికప్పుడు నివేదికలను రూపొందించి, అందుకనుగుణంగా చర్యలు చేపట్టాలి. ప్రమాదాలు జరిగినప్పుడు హడావిడి చేయడం మినహాయిస్తే ప్రమాద కారణాలపై నివేదికలను విడుదల చేసిన పరిస్థితి కూడా లేదు. దీంతో కార్మికుల రక్షణ, కార్మిక చట్టాలు, హక్కులు, పరిశ్రమల్లో సేఫ్టీ అంశాలు, పరికరాలపై నిత్యం తనిఖీలు చేయడం వట్టి మాటగానే మారింది. ఈజ్ ఆఫ్ డూయింగ్ బిజినెస్ పేరిట ప్రభుత్వ శాఖల నుండి జరగవలసిన తనిఖీలు దాదాపుగా నిలిపివేశారు. దాంతో కంపెనీల ఇష్టారాజ్యంగా ఉంది. ఫార్మా పరిశ్రమల్లో వినియోగించే హానికరమైన రసాయనాలపై ఇక్కడ పనిచేస్తున్న సిబ్బందికి పూర్తి అవగాహన కల్పించడం, రక్షణ పరికరాలు సమకూర్చడం తదితర చర్యలన్నింటినీ పరిశ్రమలు గాలికొదిలేశాయి. పరిశ్రమల నుంచి వచ్చే వ్యర్థ రసాయనాలను శుద్ధి చేయడం, పర్యావరణ పరిరక్షణకు, వాతావరణంలో విష వాయువుల మోతాదును తగ్గించడానికి గ్రీన్ బెల్ట్‌ను ఏర్పాటు చేయడం, రహదారులను నిర్మించడం వంటివి ఎక్కడా కానరావడంలేదు.

ప్రమాదాలు జరగుతున్నా అదే నిర్లక్ష్యం

ప్రమాదాలు జరిగిన వెంటనే మంత్రులు, ప్రజా ప్రతినిధులు రావడం, కంపెనీల్లో భద్రతా చర్యలు చేపడుతున్నామని ప్రకటించడం ఆనవాయితీగా మారింది. గతంలో సెజ్‌లో జరిగిన ప్రమాదాలపై కమిటీలు వేసి, విచారణ జరిపించిన వైసిపి ప్రభుత్వం ఇంతవరకు ఆ నివేదికలను బయటపెట్టలేదు. కర్మాగారాల్లో భద్రతా చర్యలపై తనిఖీలు చేయాల్సిన పరిశ్రమలు, అగ్నిమాపక, కాలుష్య నియంత్రణ మండలి, తదితర శాఖల అధికారులు యాజమాన్యాలు ఇచ్చే ముడుపులు తీసుకుని 'అంతా బాగానే ఉంది' అని సర్టిఫికెట్ ఇచ్చేస్తున్నారు.

అధికారులు ఏడాదికి రెండుసార్లు ప్రతి కంపెనీ, పరిశ్రమలో భద్రతా ఏర్పాట్లు తనిఖీలు చేసి, లోపాలను సరిచేయించాలి. కానీ జిల్లాలోని పరిశ్రమల్లో ఈ విధంగా తనిఖీలు చేస్తున్న దాఖలాలు లేవనే చెప్పాలి. ఇప్పటికైనా అధికారులు, పాలకులు స్పందించి ఫార్మా కంపెనీల్లో ప్రమాదాలు జరగకుండా తగిన భద్రతా చర్యలు చేపట్టి... ఉద్యోగులు, కార్మికుల ప్రాణాలు కాపాడాలి.

# అంతర్ధానమవుతున్న మాతృభాషలు

మనిషి తన తల్లికి ఎంత దగ్గరగా ఉంటాడో మాతృభాషకు కూడా అంత దగ్గరగా ఉంటాడు. పిల్లవాడు, తన భాషా సామర్థ్యాన్ని తల్లి నుండి నేర్చుకుంటాడు. ఏ తల్లీ కూడా అప్పుడే పుట్టిన పిల్లాడికి ఎలాంటి వ్యాకరణ నిబంధనల్ని బోధించదు. అయినా, తన తల్లి పెదాల కదలికలు, ఆమె అభినయాలను గమనించడం ద్వారా, ఆమె మాటల ధ్వని, ఆ మాటల కూర్పును గ్రహించడం ద్వారా ఆ పిల్లాడు అంత సంక్లిష్టమైన నిబంధనల్ని వంటబట్టించుకుంటాడు. పిల్లలు భాషలను పాఠశాలలో నేర్చుకుంటారనే ఒక విస్తృతమైన తప్పుడు అభిప్రాయం ఉంది. అది మాతృభాషేతర భాషల విషయంలో వాస్తవం కావచ్చు. ద్వితీయ, తృతీయ లేక ఇతర భాషల్ని వ్యాకరణం, అనువాదం ద్వారా నేర్చుకోవాల్సి ఉంటుంది. కానీ పిల్లవాడు మూడు సంవత్సరాల వయసొచ్చే సమయానికి మాతృభాష లోని దాదాపు అన్ని సంక్లిష్టతలను నేర్చుకోవడానికి అనుగుణంగా మెదడు నిర్మితమై ఉంటుంది. లేఖనం (రాత) అనేది వేరే అంశం. కొన్ని లక్షల సంవత్సరాల మానవ జాతి చరిత్రలో, లేఖనం అనేది ఏడు వేల సంవత్సరాల క్రితమే వ్యక్తీకరణకు, సమాచారాన్ని అందించే, జ్ఞాపకాలను నిల్వ చేసే సాధనంగా మారింది. భాష అంటే ప్రాథమికంగా మాట్లాడటం. లేఖనం ద్వారా తరాల మధ్య సుదీర్ఘ కాలంపాటు భాషాపరమైన సంబంధ బాంధవ్యాలకు అవకాశం ఇవ్వడం భాషకుండే అదనపు లక్షణం.

నా బాల్యంలో గ్రామీణ ప్రాంతాల్లో మాతృభాష కాని ఇతర అనేక భాషలను వారాంతపు సంతల్లో జన సమూహాలు మాట్లాడడం స్వయంగా విన్నాను. అప్పట్లో రేడియో అనేది మా గ్రామంలో ఓ కొత్త యంత్ర పరికరం. ఇంట్లోకి కొత్త రేడియో సెట్ రావడంతో నేను ఎంతో ఆసక్తిగా స్టేషన్లను కదిలిస్తుండేవాడ్ని. వారాంతపు సంతల్లో వినని అనేక భాషల్ని రేడియోలో విన్నాను. దీంతో అసలు ఈ ప్రపంచంలో ఇంకా ఎన్ని భాషలు ఉన్నాయో తెలుసుకోవాలనే ఆసక్తి నాలో పెరిగింది.

1970లో ఒక విశ్వవిద్యాలయం విద్యార్థిగా భారతీయ భాషలపై జనగణనకు సంబంధించిన చిన్న పుస్తకాన్ని చూశాను. దానిలో 109 భాషల జాబితా ఉంది. ఆ జాబితాలో చివరన "అన్ని ఇతర భాషలు" అని ఉంది. అంటే 108 భాషల కన్నా ఎక్కువ భాషలు ఉన్నాయనే దానికి ఇదొక సూచిక. ఇంతకన్నా ముందుగా జనాభా లెక్కల్లో మరికొన్ని వివరాలు తెలుసుకోవాలనే ఉద్దేశంతో యూనివర్సిటీ లైబ్రరీలో 1961 జనాభా గణాంకాల కోసం వెతికాను. ఆ గణాంకాలలో నేను దిమ్మతిరిగే విషయాలను గమనించాను. ఆ జాబితాలో 1652 భాషల్ని తమ మాతృభాషగా భారతీయులు పేర్కొన్నారు. పైన ఉదాహరించిన భాషల గణాంకాలకు సంబంధించి రెండు రకాల సంఖ్యల్ని పోల్చితే 10 సంవత్సరాల కాలంలో (అంటే 1961–1971 మధ్య కాలంలో) భారతదేశం మొత్తం 1544 భాషల్ని కోల్పోయింది.

భాషా గణనను మామూలు అంక గణితం ద్వారా విభజించలేం. దానికి శిక్షణ పొందిన భాషా పండితుల పరిశీలన అవసరం ఉంటుంది. అందువలన భారతీయ జనగణన రిజిస్ట్రార్ దగ్గర పని చేస్తున్న భాషా పండితులు, విద్యావిషయక నిష్ణాతుల సాహిత్యంలో నమోదుచేయబడిన మాతృభాషల పేర్లు (జనాభా లెక్కల సమయంలో ప్రజలు చెప్పినవి) ఏమైనా ఉన్నాయేమోనని అందుబాటులో ఉన్న గ్రంథాలయాలలో అధ్యయనం చేయాల్సి ఉంటుంది. దీనికి ఖచ్చితంగా సమయం తీసుకుంటుంది. అందువల్ల సాధారణంగా భాషకు సంబంధించిన గణాంకాలను చివరగా ప్రకటిస్తారు.

1971 భాషా గణనకు, భాషా గణాంకాల ప్రకటన మధ్య కాలంలో బంగ్లాదేశ్ యుద్ధం జరిగింది. తరువాత కాలంలో బంగ్లాదేశ్‌గా మారిన తూర్పు పాకిస్తాన్, పశ్చిమ పాకిస్తాన్ నుండి భాషా సమస్య పైనే విభజనను కోరింది. భారత ప్రభుత్వం భాషా వైవిధ్యం గురించి ఆందోళన చెంది, భాషల సంఖ్యను తగ్గించే మార్గాలను వెతికే నిర్ణయం చేసి వున్నట్లైతే, అది సహజమేనని భావించాలి. అందుకుగాను ప్రభుత్వం "పది వేల (భాషను మాట్లాడే వారి సంఖ్య) సంఖ్య" పరిమితిని విధించింది. ఈ సంఖ్యా పరిమితికి ఎలాంటి శాస్త్రీయమైన పునాది లేదు. ఒక భాషను భాషగా పరిగణించాలంటే ఆ భాషను మాట్లాడేవారు కేవలం ఇద్దరుంటే చాలు. 1970 ప్రాంతంలో 1544 "మాతృభాషలు" ఆకస్మికంగా మౌనం వహించాయా? కచ్చితంగా కాదు. అవి కొద్ది జనాభా ఉన్న భౌగోళిక ప్రాంతాల్లో కొనసాగాయి.

ప్రభుత్వం కృత్రిమంగా విధించిన సీలింగ్ కారణంగా వాస్తవానికి ఎన్ని భాషలు అంతర్ధానయ్యాయో తెలుసుకోవాలంటే 1971 జనగణనను 2011 జనగణనతో పోల్చి చూడాలి. ప్రజలు తమ మాతృభాషగా పేర్కొన్న భాషల్ని లెక్కించడానికి అదే జనగణన పద్ధతిని అనుసరించగా భారతదేశంలో ప్రజలు 1369 భాషలను మాట్లాడుతున్నట్లు 2011 జనగణన నిర్ధారించింది. రెండు సంఖ్యలను పోల్చి చూడడం ద్వారా 1961 నుండి 2011 వరకు...అంటే 50 సంవత్సరాల్లో (1,652–1,369=283) 283 భాషలు అంతరించి పొయ్యాయనే నిర్ధారణకు ఎవరైనా రావచ్చు. అంటే సంవత్సరానికి సగటున నాలుగు లేక ఐదు భాషలు లేదా ప్రతీ రెండు లేక మూడు నెలలకొక భాష అంతరించినట్టు అర్థం చేసుకోవాలి. గతంలో ఓ వెయ్యి సంవత్సరాల పాటు "అంతర్ధానమైన" భాషలు ఉనికిలో ఉన్నాయనే విషయాన్ని పరిగణనలోకి తీసుకుంటే, భారత దేశంలో భాషల అంతర్ధాన రేటు గుండెలు అదిరిపోయే విధంగా ఉంది. జనగణన "మాతృభాషలనే" మాటను ఉపయోగించినప్పుడు, వాటిలో చిన్న లేదా అల్ప సంఖ్యాక భాషలు మాత్రమే కాక అధిక సంఖ్యాక భాషలు కూడా ఉన్నాయనే విషయం ఎవరికైనా అంత తేలిగ్గా స్ఫురణకు వస్తుందనుకోలేం.

భారతదేశ ప్రజలు మాట్లాడిన వివిధ భాషల వివరాలు దశాబ్దాల వారీగా చూస్తే, 1961లో బంగ్లా మాట్లాడేవారు మొత్తం జనాభాలో 8.17 శాతం ఉండగా అర్ధ శతాబ్దం తరువాత వారి సంఖ్య 8.03 శాతానికి తగ్గింది. మొత్తం జనాభాలో మరాఠీ భాష మాట్లాడేవారి సంఖ్య 7.62 శాతం నుండి 6.86 శాతానికి, తెలుగు మాట్లాడేవారు 8.16 శాతం నుండి 6.70 కి, తమిళం మాట్లాడే వారి సంఖ్య మరీ దారుణంగా 6.88 శాతం నుండి 5.70 శాతానికి దిగజారింది. వాస్తవానికి హిందీ భాష తరువాత ఎక్కువగా మాట్లాడే మొదటి ఎనిమిది భాషలు–బంగ్లా, మరాఠీ, తెలుగు, తమిళం, గుజరాతీ, ఉర్దూ, కన్నడం, ఒడియా మొత్తం జనాభాలో 2011 జనగణన ప్రకారం 42.37 శాతం కాగా హిందీ ఒక్కటే 43.63 శాతంగా నమోదైంది. హిందీ మాట్లాడేవారి సంఖ్య ఎప్పుడూ పెరుగుతూనే ఉంది. 1961లో 36.99 శాతంగా నమోదైన హిందీ మాట్లాడే వారి సంఖ్య 2011 నాటికి మొత్తం జనాభాలో 43.63 శాతానికి పెరిగింది. హిందీ, సంస్కృతం, గుజరాతీ భాషలను మినహాయిస్తే మిగిలిన గుర్తించబడిన అన్ని భాషల అంతర్ధానం కొనసాగుతూనే ఉందని 2011 జనగణన తెలియజేస్తుంది. 1961లో సంస్కృత భాషను మాతృభాషగా పేర్కొన్న వారి సంఖ్య 2,212 మంది కాగా 2011 లెక్కల్లో ఆ సంఖ్య 11 రెట్లు పెరిగింది. అంటే ఆ సంఖ్య 24,821కి పెరిగింది. 2011లో జరిగిన భాషా గణన వివరాలను 2018లో ప్రకటించారు.

తమిళ భాష ప్రపంచంలోనే అత్యంత పురాతన జీవభాషగా ఉంది. కన్నడం, మరాఠీ భాషలు సుమారు రెండు వేల సంవత్సరాలుగా, మలయాళం, బంగ్లా, ఒడియా భాషలు కూడా దాదాపు 1000 సంవత్సరాలుగా జీవభాషలుగా ఉంటున్నాయి. సంస్కృతం దాదాపు వెయ్యి సంవత్సరాలకు పైగా జీవభాషగా లేకుండా నిలిచిపోయింది. దీనికి భిన్నంగా 17వ శతాబ్దంలో భారతదేశానికి వచ్చిన ఇంగ్లీష్ భాష అందరి అంగీకారం పొందింది. దీనిని మాట్లాడే వారి సంఖ్య జనగణనలో 2,59,878గా చూపబడింది. ఇంగ్లీష్ దినపత్రికల సంఖ్య కూడా గణనీయంగా పెరిగింది. భారతదేశంలో ఏడు లక్షల గ్రామాల్లో, రెండు వేల నగరాలు, పట్టణాల్లో ఇంగ్లీష్ మాధ్యమ పాఠశాలలు నిర్వహించబడుతున్నాయి. ఇంగ్లీష్ టీవీ ఛానళ్ల రేటింగ్ పాయింట్లు కూడా పెరిగిపోతున్నాయి. అసలు ఇంగ్లీష్ మాట్లాడే వారి సంఖ్య (సంస్కృతం మాట్లాడే వారి సంఖ్యకు భిన్నంగా) పెరుగుతుండడం నిజమే అని తెలుస్తుంది.

విచారకరమైన నిర్ధారణ ఏమంటే భారతీయులు మాట్లాడే అల్ప సంఖ్యాక, అధిక సంఖ్యాక భాషలన్నీ (హిందూత్వ భావజాలాన్ని అనుసరించేవారు ఇష్టపడే భాషలను మినహాయిస్తే) నేడు వాటి ఉనికికి సంబంధించిన సంక్షోభాన్ని ఎదుర్కొంటున్నాయి. మన రాజ్యాంగంలో పేర్కొన్నట్లుగా బహు భాషలు మాట్లాడే వివిధ రాష్ట్రాల సమాఖ్యగా ఉన్న భారత దేశానికి ఇది మంచిది కాదు.

## మత్స్యకారులకు కొవ్వలి ఆర్థిక సహాయం





మొగల్తూరు, జూలై 8 (ప్రజాపాలన ప్రతినిధి) :మత్స్యకారులకు తాను ఎల్లప్పుడూ అండగా ఉంటానని కొవ్వలి ఫౌండేషన్ చైర్మన్, నరసాపురం నియోజవర్గ తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకుడు కొబ్బరి ఎత్తి రాజా రామ్మోహన్ నాయుడు తెలిపారు. మొగల్తూరు మండలం మోళ్ళపర్రు గ్రామంలో ఇటీవల జరిగిన విద్యుత్ ప్రమాదంలో మృతి చెందిన తిరుమాని వెంకటేశ్వరరావు, బందన నాగరాజుల కుటుంబ సభ్యులకు రూ 10 వేల రూపాయలు చొప్పున రూ 20 వేల రూపాయల ఆర్థిక సహాయాన్ని కొవ్వలి రామ్మోహన్ నాయుడు కొవ్వలి ఫౌండేషన్ సభ్యుల ద్వారా శనివారం అందజేశారు. విద్యుత్ ప్రమాదంలో వెంకటేశ్వరరావు, నాగరాజులు మృతి చెందడం బాధాకరమని ఆపదలో ఉన్నవారికి తనవంతు సేవలు అందిస్తున్నానని, మత్స్యకారులకు అన్ని విధాలుగా ఆదుకుంటానని కొవ్వలి రామ్మోహన్ నాయుడు తెలిపారు. బాధిత కుటుంబాలను ప్రభుత్వం కూడా అన్ని విధాలుగా ఆదుకోవాలని ఆయన సూచించారు. ఈ సందర్భంగా తెదేపా నాయకులు సత్తినేని సర్వేశ్వరరావు, వాతాడి ఉమా మహేశ్వరరావు, సత్తినేని బాబ్జీ, సంకు భాస్కరనాయుడు, లక్కు శ్రీను, అంద్రాజు రామన్నలు మాట్లాడుతూ కొవ్వలి ఫౌండేషన్ ద్వారా రామ్మోహన్ నాయుడు సమాజానికి అందిస్తున్న సేవలను కొనియాడారు. ఆపదలో ఉన్న వారికి ఆపద్భాందవుడిగా ఆదుకోవడంలో రామ్మోహన్ నాయుడు ముందుండటం అభినందనీయమని వారు అన్నారు. ఈ కార్యక్రమంలో రేవు పద్మారావు, అంద్రాజు వెంకటేశ్వరరావు, నంద్యాల బాబు, భూపతీ బాబ్జీ, మూస్కుడి రవి, రాజబాబు, భోగిరెడ్డి ముత్యం, నంద్యాల హనుమంతు, పంజా దినేష్ తదితరులు పాల్గొన్నారు.

## గుడివాడ సబ్ డివిజన్ పరిధిలో గంజాయి విక్రయాలపై పోలీసులు దాడులు, 20 మంది అరెస్ట్, భారీగా గంజాయి స్వాధీనం



గుడివాడ,ప్రజాపాలన ప్రతినిధి :గుడివాడ సబ్ డివిజన్ పరిధిలో గంజాయి విక్రయాలపై పోలీసుల దాడులు నిర్వహించారు. స్పెషల్ డ్రైవ్ లో భాగంగా నిర్వహించిన దాడుల్లో,డివిజన్ పరిధిలో పెద్ద ఎత్తున గంజాయిని స్వాధీనం చేసుకొని పలువురుని అరెస్టు చేశారు. డీఎస్పీ పి శ్రీకాంత్ తెలిపిన వివరాల ప్రకారం ఆరు పోలీస్ స్టేషన్ల పరిధిలో నిర్వహించిన దాడుల్లో 20 మంది అరెస్ట్ చేసి, ఓ బైక్,16.750 కిలోల గంజాయి స్వాధీనం చేసుకున్నట్లు తెలిపారు. ఈ నెల అంతా గంజాయి నివారణ డ్రైవ్ నిర్వహిస్తున్నామని, గంజాయి విక్రయాలపై తమకు సమాచారం అందిస్తే చర్యలు చేపడతామని డిఎస్పి శ్రీకాంత్ అన్నారు. డివిజన్ పరిధిలో గంజాయి విక్రయించాలంటే భయపడే విధంగా, చర్యలు తీసుకుంటున్నామని డిఎస్పీ చెప్పారు. స్మగ్లర్లను పట్టుకోవడంలో చాకచక్యంగా వ్యవహరించిన సిబ్బందికి సిఐ తులసీదర్ తో కలిసి, డీఎస్పీ శ్రీకాంత్ రివార్డులు అందజేశారు....

## కుమారదేవం లో ఘనంగా రాజశేఖరరెడ్డి జయంతి ఉత్సవాలు



ప్రజాపాలన ప్రతినిధి కొవ్వూరు: తూర్పు గోదావరి జిల్లా కొవ్వూరు మండలం కుమార దేవం లో ఘనంగా రాజశేఖరరెడ్డి 74వ జయంతి ఉత్సవాలు నిర్వహించారు,ముందుగా దివంగత ముఖ్యమంత్రి రాజశేఖరరెడ్డి విగ్రహానికి పూలమాలలు వేసి, కేక్ కట్ చేసి నివాళులర్పించారు, ఈ కార్యక్రమానికి నాయకులుకార్యకర్తలు,వై.ఎస్.ఆర్లఃఅభిమానులు పాల్గొన్నారు.

## రాష్ట్రవ్యాప్త వారాహి విజయయాత్ర ను జయప్రదం చెయ్యండి



రాజుపాలెం ప్రజాపాలన :జనసేన అధినేత శ్రీ పవన్ కళ్యాణ్ గారు చేపట్టిన రాష్ట్రవ్యాప్త వారాహి విజయయాత్ర ఈనెల తొమ్మిదో తారీఖున ఉమ్మడి పశ్చిమగోదావరి జిల్లా ఏలూరులో మొదలవుతున్న సందర్భంగా అదే రోజు సాయంత్రం ఏలూరులో బహిరంగ సభ జరుగును. కావున జనసేన పార్టీ నాయకులు కార్యకర్తలు వీర మహిళలు అధిక సంఖ్యలో పాల్గొని ఈ కార్యక్రమాన్ని జయప్రదం చేయాలని కోరుతూ రాజుపాలెం మండల జనసేన ఉపాధ్యక్షులు పసుపులేటి వెంకటస్వామి

# ప్రజల గుండెల్లో చెరగనిముద్ర వై.ఎస్.అర్: ఎమ్మెల్యే గ్రంధి



భీమవరం, జూలై 8 (ప్రజాపాలన ప్రతినిధి) : దివంగత ముఖ్యమంత్రి డాక్టర్ వైయస్ రాజశేఖర్ రెడ్డి ప్రజల గుండెల్లో చెరగని ముద్ర వేసుకున్నారని ఎమ్మెల్యే గ్రంధి శ్రీనివాస్ అన్నారు. రాజశేఖర్ రెడ్డి 74 వ జయంతి వేడుకలు శనివారం స్థానిక క్యాంపు కార్యాలయంలో ఎమ్మెల్యే గ్రంధి శ్రీనివాస్ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. రాజశేఖర్ రెడ్డి విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. అనంతరం భారీ కేకును కట్ చేసి పార్టీ శ్రేణులకు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాజశేఖర్ రెడ్డి ఆనాడు ప్రజల కష్టాలను స్వయంగా తెలుసుకోవడానికి రాష్ట్రమంతా పాదయాత్ర చేశారని అధికారం చేపట్టిన వెంటనే విద్యుత్ బకాయిలను రద్దుచేసి రైతులకు మేలు చేయడంతో పాటు పావలా వడ్డీకే బ్యాంకుల ద్వారా రుణాలు అందించి మహిళల ఆర్థిక అభివృద్ధికి పాటుపడ్డారని అన్నారు. ఫీజు రియంబర్స్మెంట్ పథకాన్ని ప్రవేశపెట్టి బడుగు, బలహీన, పేద, మధ్యతరగతి వర్గాల పిల్లలకు ఉన్నత చదువులు చదివే అవకాశాన్ని కల్పించి వారిని ఇంజనీర్లు, డాక్టర్లు చేసిన ఘనత రాజశేఖరరెడ్డిదేనని అన్నారు. పోలవరం ప్రాజెక్టు పనులను వేగవంతం చేసిన రాజశేఖరరెడ్డి రైతుల సంక్షేమానికి అనేక సంక్షేమ పథకాలను అమలు చేశారని ఇల్లు లేని నిరుపేదలకు ఇళ్ల స్థలాలు మంజూరుచేసి గృహాలను నిర్మించారని అన్నారు. పేదలకు కార్పొరేట్ వైద్యాన్ని అందించేందుకు ఆనాడు ఆరోగ్య శ్రీ పథకాన్ని అమలు చేశారని రాష్ట్రంలో సువర్ణ పాలన అందించిన దివంగత ముఖ్యమంత్రి డాక్టర్ వైయస్ రాజశేఖరరెడ్డిని ప్రజలు తమ గుండెల్లో చిరస్థాయిగా నింపుకున్నారని అన్నారు. నేడు ఆయన తనయుడు ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి రెండు అడుగులు ముందుకేసి ప్రజలకు సువర్ణపాలన అందిస్తున్నారని తండ్రికి మించిన తనయుడుగా ప్రజల్లో పేరు తెచ్చుకున్నారని ఎమ్మెల్యే గ్రంధి శ్రీనివాస్ స్పష్టం చేశారు. డీసీఎంఎస్ చైర్మన్ వేండ్ర వెంకటస్వామి మాట్లాడుతూ దివంగత ముఖ్యమంత్రి రాజశేఖర్ రెడ్డి పాలనలో ప్రజలు సుభిక్షంగా ఉన్నారని నేడు ఆయన తనయుడు, ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి పాలనలో ప్రజలు సుభిక్షంగా ఉన్నారని తెలిపారు. రాబోయే ఎన్నికల్లో మరోసారి ముఖ్యమంత్రిగా జగన్మోహన్ రెడ్డి అధికారం చేపట్టడం ఖాయమని అన్నారు. ఈ కార్యక్రమంలో పలువురు ప్రజా ప్రతినిధులు, పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## దివంగత వైఎస్సార్‌ను ప్రజల మనస్సుల్లో సజీవంగా నిలిపిన సీఎం జగన్మోహనరెడ్డి



గుడివాడ : పేద బడుగు బలహీన వర్గాలకు అనేక సంక్షేమ పథకాలను అందించిన మహానేత దివంగత ముఖ్యమంత్రి వైయస్ రాజశేఖరరెడ్డిని పట్టణ అధ్యక్షుడు గొర్ల శ్రీను, సినీయర్ నాయకులు దుక్కిపాటి శశిభూషణ్, మండలి హనుమంతరావులు అన్నారు. శనివారం స్థానిక శరత్‌థియేటర్‌లోని వైయస్సార్‌సిపి కార్యాలయంలో దివంగత ముఖ్యమంత్రి వైయస్ 74వ జయంతి, రైతు దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా వైయస్ విగ్రహానికి పూలమాల వేసి నివాళులర్పించి జయంతి కేక్‌ను కట్ చేశారు. అనంతరం వారు మాట్లాడుతూ వైయస్ హయాంలో అమలుపర్చిన సంక్షేమ పథకాలు నేటికీ మార్గదర్శకమని, ఆయన ఆశయాల సాధనకు వైకాపా నాయకులు, కార్యకర్తలు నడుం బిగించాలన్నారు. పేదలకు సంక్షేమ పథకాలను అమలు పర్చిన ఘనత ముఖ్యమంత్రి జగన్‌మోహనరెడ్డికే దక్కుతుందన్నారు. ఈ కార్యక్రమంలో ఎన్టీఆర్ స్టేడియం కమిటీ వైస్ చైర్మన్ పాలేటి చంటి, ఎస్సీ సెల్ అధ్యక్షుడు రేమల్లి నీలాకాంత్(పసి), ఏలేటి విలియం జోషి, మామిళ్ళ ఏలీసా, వెంపటి సైమన్, అల్లం సూర్యప్రభ, జ్యోతుల సత్యవేణి, అల్లం రామ్మోహన్, కొంకితల ఆంజనేయప్రసాద్, లోయ రాజేష్, జోగా సూర్యప్రకాష్, సింగవరపు జోసఫ్, తదితరులు పాల్గొన్నారు. 35వ వార్డులోని రాజశేఖర్‌రెడ్డి విగ్రహానికి నివాళ్ళు పేదల నాయకుడు వైయస్ రాజశేఖరరెడ్డి 74వ జయంతిని 35వ వార్డులోని రాజశేఖరెడ్డి విగ్రహం వద్ద వార్డు వైసీపి నాయకులు ఏలేటి విలియంజోషి, కారే శ్రీనివాసరావు, సింగవరపు జోషఫ్, జోషిలు నిర్వహించారు.

## మహిళలు ఆర్థికంగా బలోపేతం కావాలి



భీమవరం, జూలై 8 (ప్రజాపాలన ప్రతినిధి) :ప్రతి మహిళ ఆర్థికంగా బలోపేతం కావాలని ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి అనేక సంక్షేమ పథకాలను అమలు చేస్తున్నారని ఎమ్మెల్యే గ్రంధి శ్రీనివాస్ అన్నారు. శనివారం స్థానిక త్యాగరాజ భవనంలో మెప్మా ఆధ్వర్యంలో డ్వాక్రా మహిళలు తయారుచేసిన వస్తువుల విక్రయాలకు సంబంధించి ఏర్పాటుచేసిన అర్బన్ మార్కెట్ ను ప్రారంభించిన ఎమ్మెల్యే గ్రంధి శ్రీనివాస్ మాట్లాడుతూ నాడు దివంగత ముఖ్యమంత్రి డాక్టర్ వైయస్ రాజశేఖర్ రెడ్డి డ్వాక్రా సంఘాలను బలోపేతం చేశారని పావలా వడ్డీకే రుణాలు ఇచ్చారని అన్నారు. మహిళలు ఆర్థికంగా బలోపేతం అయితే ఆ కుటుంబాలు అన్ని విధాలుగా ఉన్నత స్థితికి చేరుకుంటాయని ఆనాడు రాజశేఖరరెడ్డి భావించారని నేడు ఆయన తనయుడు, ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి తండ్రి బాటలో నడుస్తూ డ్వాక్రా మహిళలను అన్ని విధాలుగా ప్రోత్సహిస్తున్నారని అన్నారు. మహిళలు పారిశ్రామికవేత్తలుగా, వ్యాపారవేత్తలుగా తయారు కావాలని, ఇటువంటి వ్యాపారాల ద్వారా ఆర్థికంగా సంపాదించుకోవచ్చని అన్నారు. డ్వాక్రా మహిళలకు వడ్డీలేని రుణాలు ఇస్తూ వారి చేత ఇటువంటి వ్యాపారాలు చేయిస్తూ ఆర్థిక భరోసా కల్పించడంతో పాటు మరో ప్రక్క కుటుంబ అవసరాలకు కూడా ఆదాయం ఉపయోగపడే విధంగా ముఖ్యమంత్రి మహిళలను ప్రోత్సహిస్తున్నారని అన్నారు. డ్వాక్రా మహిళలు బ్యాంకు రుణాలు తీసుకుని ఇటువంటి వ్యాపారాలు చేసుకోవడం వల్ల ఆదాయంతో పాటు మానసిక ఉల్లాసం కూడా ఉంటుందని ఆయన అన్నారు. ముందుగా మహిళలు తయారు చేసిన ఉత్పత్తులను పరిశీలించి ఆయన వారిని అభినందించారు.

## అంచుల వారి పాలెం గ్రామం లో ఘనముగా డాక్టర్ వైఎస్సార్ జయంతి (రైతు దినోత్సవ వేడుకలు) వేడుకలు



రాజుపాలెం ప్రజాపాలన: ప్రతిక్షణం.. ప్రజాహితం కోరుకున్న మహనీయుడు డాక్టర్ వైఎస్సార్ అని, పేదప్రజల సంక్షేమమవే ధ్యేయంగా బ్రతికిన మహనీయుడు మాజీ ముఖ్యమంత్రి వర్యులు డాక్టర్ వైయస్ రాజశేఖరరెడ్డి గారు అని లిసర్పంచ్ అంచుల రామాంజనేయులు గారు కొనియాడారు. ఈ సందర్భంగా వైఎస్సార్‌గారి 74వ జయంతి సందర్భంగా ఆయన స్మృతులను స్మరించుకుంటూ ఆ మహనేత కు ఘనమైన నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో మండల వైస్ ఎంపీపీ హరి సూరమ్మ నాగేశ్వర రావు గారు , వైస్ సర్పంచ్ గలభ ధనలక్ష్మీ వేంకటేశ్వర్లు గారు,గ్రామ సచివాలయ కన్వీనర్ వేపూరి స్వామి శంకర్ రావు గారు, బసివల ఆదినారాయణ, అంచుల పుల్లయ్య, అగ్రికల్చరల్ అసిస్టెంట్ సుచరిత ,బసివల సీతారామయ్య, తోట వేంకటేశ్వర్లు,అంచుల చుక్కయ్య, అంచుల వీరాంజనేయులు, అంచుల సీతారామయ్య,రాజనాల ప్రకాష్ రావు, వేపూరి కన్నయ్య, సందు వేంకటేశ్వర్లు, మెడిసెట్టి సాంబయ్య మరియు తదితరులు పాల్గొన్నారు.

## బందరుకి పూర్వవైభోగం రావాలి: వల్లభనేని బాలశౌరి..!

మచిలీపట్నం, జులై 8 ప్రజాపాలన:స్థానికంగా మెడికల్ కాలేజీ రావడం గొప్ప విషయమని, పురాతనమైన బందరు నగరానికి పూర్వవైభవం రావాలని మచిలీపట్నం పార్లమెంటు సభ్యులు వల్లభనేని బాలశౌరి అన్నారు. శనివారం ప్రభుత్వ సర్వజన ఆస్పత్రిలో రూరల్ ఎలక్ట్రిఫికేషన్ కార్పొరేషన్ వారి సి.ఎస్. ఆర్. నిధులతో రూబీ 35 లక్షలతో బ్లడ్ కంప్లైంట్ పరికరాలను ఎంపీ బాలశౌరి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్రం మొత్తం మీద ప్రప్రథమంగా సి. ఎస్. ఆర్. ఫండ్స్ బందరు పార్లమెంటుకి పెద్ద మొత్తంలో తీసుకొచ్చింది తానేనని అన్నారు. మచిలీపట్నం భారత్ ఎలక్ట్రానిక్స్ నుండి రూబీ కోటి 70 లక్షలతో సిటీ స్కాన్ సమకూర్చినట్లు అది పేద ప్రజలకు ఎంతగానో ఉపయోగపడుతుందని బాలశౌరి ఈ సందర్భంగా అన్నారు. మచిలీపట్నానికి మెడికల్, నర్సింగ్ కాలేజీలు రావడం ద్వారా స్థానికంగా ఉపాధి అవకాశాలు మెరుగుపడతాయన్నారు. అదే విధంగా ప్రభుత్వ ఆసుపత్రి వైద్య సేవలు పేద ప్రజలకు అందుబాటులో ఉండే విధంగా ఉంటాయని బాల బాలశౌరి అన్నారు. మచిలీపట్నానికి మెడికల్ కాలేజీ రావటం గొప్ప విషయమని ఈ సందర్భంగా స్పష్టం చేశారు. ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి బాలశౌరి మాట్లాడుతూ, మచిలీపట్నంలో మెడికల్ కళాశాల, నర్సింగ్ కళాశాల కావాలి అంటే వెంటనే ఒప్పుకున్న ముఖ్యమంత్రి జగన్ కి కృతజ్ఞతలు తెలియజేస్తున్నానని అన్నారు. అలానే బెల్ , పవర్ ఫైనాన్స్ కార్పొరేషన్ వారి ఆధ్వర్యంలో సి ఎస్ ఆర్ ఫండ్స్ కింద మచిలీపట్నం పార్లమెంట్ పరిధిలో ఉన్న ఆసుపత్రులకు 5 కోట్ల రూపాయలతో అన్ని సామాగ్రి ఇచ్చారని వారికి కృతజ్ఞతలు తెలియజేశారు. ఓట్లు వేసి గెలిపించినందుకు తన పార్లమెంటును అభివృద్ధి చేసుకోవడం కనీస బాధ్యత అని తాను తీసుకొచ్చిన సిఎస్ఆర్ ఫండ్స్ ఏ ఒక్కరు తీసుకు రాలేదని, ఇక్కడ డాక్టర్లు వారు రోగులకు చేస్తున్నటువంటి సేవను చూస్తుంటే చాలా ముచ్చటేస్తుంది అని, డాక్టర్ వృత్తి అనేది ఒక పవిత్రమైనదని డాక్టరు కావాలి అంటే క్లాసులో బాగా చదివే విద్యార్థులకు, ఇంట్లో ఆర్థిక స్థోమత ఉన్నటువంటి వారికి మాత్రమే అవకాశం ఉంటుందని అన్నారు.

## కామ్రేడ్ మురాల రాజేష్ మృతి



గుడివాడ : రాష్ట్ర వ్యవసాయ కార్మిక సంఘం కృష్ణా జిల్లా కార్యదర్శి, సిపిఎం జిల్లా సెక్రటేరియట్ సభ్యులు కామ్రేడ్ మురాల రాజేష్ అనారోగ్యంతో మృతి చెందారు. శనివారం తెలవారు జామున ఉనికిలి గ్రామంలోని అయన స్వగృహంలో కిడ్నీ వ్యాధి కారంణంగా మృతి చెందారు. అయన మృతదేహనికి పార్టీ నాయకులు ఎర్రజెండా కప్పి నివాళి అర్పించారు. ఈ కార్యక్రమంలో సిపియం పార్టీ రాష్ట కార్యదర్శి వర్గ సభ్యులు వై.వెంకటేశ్వరావు, వి.వెంకటేశ్వర్లు, జిల్లా కార్యదర్శి వై.నరసింహారావు, జిల్లా కార్యవర్గ సభ్యులు ఆర్.రఘు, రాష్ట్ర కమిటీ సభ్యులు ధడలా సుబ్బారావు, జిల్లా కార్యవర్గ సభ్యురాలు జ్యోతి, వ్య.కా.స జిల్లా కార్యదర్శి కోట కళ్యాణ్, ప్రజానాట్య మండలి జిల్లా అధ్యక్షులు కొండలబాబు, జిల్లా కన్వీనర్ బాజీబాబు, డివిజన్ కార్యాదర్శి ఆర్.సి.పి రెడ్డి, సిపిఐ నియోజవర్గ కార్యదర్శి గూడపాటి ప్రకాష్‌బాబు, సర్పంచ్ కైలే సుబ్బారావు, నాయకలు లక్ష్మణరావు, కొండా, వీరమ్మ, ప్రభుదాస్, పవన్, దళిత నాయకులు పంతగాని సురేష్, కర్రగాబ్రీయేలు, దారం కరుణాకర్, తోక్కుడుబియ్యపు చిట్టియ్య, రవీంద్ర, గ్రామస్తులు పాల్గొన్నారు

## గాయపడిన పశువుకు జనసేన నాయకుడు శస్త్ర చిక్సిత



గుడివాడ : స్థానిక మార్కెట్ సెంటర్లో రోడ్డుమీద లేగ దూడపై గుర్తు తెలియని వాహనం ఢీకొనడంతో కాలుకి గాయం అయ్యి తీవ్ర రక్తస్రావం అవడంతో జనసేన రామకృష్ణ(ఆర్.కె) స్పందించి పశువైద్యడుతో శాస్త్ర చిక్సిత చేయించారు. శనివారం మార్కెట్ సెంటర్‌లో లేగ దూడకు జరిగిన ప్రమాదాన్ని గుర్తించి పశువైద్యులతో చిక్సిత చేయించి ధనియాలపేటలోని ప్రణవాశ్రమంలో చెర్పించారు. ఈ సందర్భంగా ఆర్‌కె మాట్లాడుతూ పశువుల యజమానులు రోడ్లు మీద వదిలి వేయడం వల్ల ట్రాఫిక్కుకు ఇబ్బందితో పాటు వాటికి రక్షణ లేకుండ పోయిందన్నారు. పశువుల యజమానులు మూగజీవాలను రోడ్లమీదకు వాటిని వదలి వాటి ప్రాణాలు తీయవద్దని కోరారు. ఈ కార్యక్రమంలో జనసేన నాయకులు నూనె అయ్యప్ప, గంట అంజి, శనంక్కాయల లీలాకుమారి, పాల్గొన్నారు.

## గుడివాడలో 100 పడకల అసుప్రతిని ప్రారంభించిన రాష్ట్ర మంత్రి విడుదల రజనీ



గుడివాడ : గుడివాడ ప్రభుత్వ ఏరియా ఆసుపత్రిలో నూతనంగా నిర్మించిన 100 పడకల ఆసుపత్రిని శనివారం రాష్ట్ర వైద్య మరియు కుటుంబ సంక్షేమ శాఖ మంత్రి విడదల రజిని ప్రారంభించారు. అనతరం ఏర్పాటుచేసిన సభలో అమె మాట్లాడుతూ దివంగత ముఖ్యమంత్రి డాక్టర్ వైయస్ రాజశేఖర్‌రెడ్డి జన్మదిన సందర్భంగా ఈ ఆసుపత్రిని ప్రారంభించడం అభినందనీయమనన్నారు. రాజశేఖర్‌రెడ్డి పేద ప్రజల కోసం ప్రవేశపెట్టిన ఆరోగ్యశ్రీ, 108, 104 లాంటి పథకాలు ఎంతో ప్రజాదరణ పొందటమే కాకుండా దేశవ్యాప్తంగా ఆయుష్మాన్ భారత్ పేరుమీద వీటిని అమలు చేయడం జరుగుతుందన్నారు. టిడిపి గుండెల్లో కొరడా జులిపించే నాని అన్నను రాబోయే ఎన్నికల్లో మరలా గెలిపించాలన్నారు. మాజీ మంత్రి, ఎమ్మెల్యే కొడాలి నాని మాట్లాడుతూ దివంగత ముఖ్యమంత్రి రాజశేఖర్‌రెడ్డి ఒక డాక్టర్‌గా పేద ప్రజల కష్టాలను చూసి ఆరోగ్యశ్రీ, 108, 104 పథకాలను ప్రవేశపెట్టారని, ఇవే పథకాలను దేశమంతా అన్ని రాష్ట్రాలలో వినియోగిస్తున్నారన్నారు. ఈ కార్యాక్రమంంలో జిల్లా జాయింట్ కలెక్టర్ అపరజీత్‌సింగ్, అసుపత్రి అభివృద్ధి కమిటి చైర్మన్ ఎంవి నారాయనరెడ్డి, అసుపత్రి సూపర్ డైంట్ ఇందిరదేవి, వైసీపీ నాయకలు దుక్కిపాటి శశిభూషణ్, గోర్ల శ్రీను, తదితరులు పాల్గొన్నారు.

## వైయస్సార్ జయంతి వేడుకలు



ఏర్పేడు ప్రజాపాలన న్యూస్: వైయస్సార్ జయంతి ఏర్పేడు లో ఘనంగా జరుపుకొన్నారు. శ్రీకాళహస్తి ఎమ్మెల్యే కుమార్తె పవిత్ర రెడ్డి, ఏర్పేడు వైఎస్ఆర్సిపి ఇన్చార్జ్ కిషోర్ కుమార్ రెడ్డి వైఎస్ఆర్ విగ్రహానికి పూలమాలలు వేసి జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి మండల కార్యకర్తలు మరియు నాయకులు పాల్గొన్నారు. ముఖ్యంగా మేర్లపాక సర్పంచ్ కే .గంగాధర్, వైస్ ఎంపీపీ జమ్మల శ్రీను, జడ్పిటిసి తిరుమలయ్య, వైయస్ ఎంపీపీ జనార్ధన్, సింగిల్ విండో మాజీ చైర్మన్ నాగార్జున రెడ్డి, మేర్లపాక చంద్ర, బహుజన ఈశ్వర్, రమణ యాదవ్, ఏర్పేడు ఎంపిటిసి భరత్, గురవారెడ్డి ప్రభాకర్ రెడ్డి, కో ఆప్షన్ మెంబర్ బత్తి శెట్టి, మున్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## సాగు, త్రాగునీరు అందించలేని అసమర్ధ ప్రభుత్వం



మొగల్తూరు, జూలై 8 (ప్రజాపాలన ప్రతినిధి) :ప్రజలకు త్రాగునీరు, సాగునీరు కూడా అందించలేని చేతకాని ప్రభుత్వం వైసీపీ ప్రభుత్వమని నరసాపురం మాజీ ఎమ్మెల్యే బండారు మాధవనాయుడు విమర్శించారు. మొగల్తూరు మండలం కాళీపట్నంలో తెదేపా సీనియర్ నాయకుడు జక్కంశెట్టి వెంకటేశ్వరరావు నివాసంలో శనివారం నిర్వహించిన పార్టీ నాయకుల సమావేశంలో పాల్గొన్న మాజీ ఎమ్మెల్యే బండారు మాధవనాయుడు మాట్లాడుతూ రైతే రాజని నినాదాలకే పరిమితం చేసి రైతులకు వైసీపీ ప్రభుత్వం కనీసం సాగునీరు అందించడంలేదని రైతులకు కనీస మద్దతు ధరను, ధాన్యం సొమ్మును, పంట నష్టాలు కూడా ఇవ్వలేని దగాకోరు, చేతగాని ప్రభుత్వంగా మారిందని ఆయన తీవ్రంగా విమర్శించారు. గ్రామాలలో త్రాగునీరు, సాగునీరు అందరికీ అందించే సామర్థ్యం స్థానిక ఎమ్మెల్యేకు లేదని అధికారులు స్వచ్ఛమైన త్రాగునీరు అందించలేక పోతున్నారని కుళాయిల ద్వారా మురుగునీరు వస్తున్నా నాయకులు, అధికారులు పట్టించుకోకపోవడంతో ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని అన్నారు. మన రాష్ట్రాన్ని అన్నపూర్ణగా పిలిస్తే పశ్చిమగోదావరి జిల్లాలో వ్యవసాయానికి పెద్దపీట ఉండేదని గత నాలుగేళ్లుగా సరైన సాగునీరు అందక గోదావరి ప్రాంతాలలో రైతులు క్రాప్ హాలిడే ప్రకటించుకోవడం, పంట కాలువలు పూడిక తీత లేక, షటర్లకు మరమ్మత్తులు లేకపోవడం ప్రభుత్వ పనితీరు తేటతెల్లమవుతుందని అన్నారు. మన ప్రాంతంలో అధికారులే సాగునీరు అందించలేమంటూ సార్వాలో క్రాప్ హాలిడే ప్రకటించటం స్థానిక ఎమ్మెల్యేలు, అధికారుల చేతకానితనమని అన్నారు. ఈ కార్యక్రమంలో ఆయన వెంట పలువురు పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## వైఎస్ఆర్ ఇంటిగ్రేటెడ్ అగ్రికల్చర్ ల్యాబ్ ప్రారంభం



నందికొట్కూరు ప్రజాపాలన ప్రతినిధి: రైతు దినోత్సవం సందర్భంగా నందికొట్కూరు పట్టణంలోని వ్యవసాయ శాఖ కార్యాలయం ఆవరణంలో నూతనంగా నిర్మించిన డా “ వైఎస్ఆర్ ఇంటిగ్రేటెడ్ అగ్రికల్చర్ ల్యాబ్ ను ప్రారంభించిన మన నందికొట్కూరు గౌరవ శాసనసభ్యులు తొగురు ఆర్థర్ ఈ కార్యక్రమంలో రాష్ట్ర ఉర్దూ అకాడమీ డైరెక్టర్ శ్రీ హాజీ అబ్దుల్ శుకూర్ గారు, రాష్ట్ర గృహ నిర్మాణ సంస్థ డైరెక్టర్ శ్రీమతి గంగిరెడ్డి రమాదేవి , మున్సిపల్ చైర్మన్ దాసి సుధాకర్ రెడ్డి , వైస్ చైర్మన్ మొల్ల రబ్బానీ , ఎంపీపీ మురళీ కృష్ణారెడ్డి , కౌన్సిలర్ ఉండవల్లి ధర్మారెడ్డి , జాకీర్ హుస్సేన్ , బ్రాహ్మణ కొట్కూరు సింగిల్ విండో చైర్మన్ శ్రీహరి సర్వోత్తమ్ రెడ్డి , నందికొట్కూరు సింగిల్ విండో చైర్మన్ సగినెల. హుస్సేనయ్య , జిల్లా ఎస్సీ విభాగం అధ్యక్షులు శ్రీ యస్. వెంకట రమణ , జిల్లా ఎస్సీ ఎస్టీ విజిలెన్స్ కమిటీ సభ్యులు శ్రీ సంటిగారి దిలీప్ రాజ్ , ఏడి విజయ శేఖర్ , పశుసంవర్ధక శాఖ ఏడి వరప్రసాద్ , వీరాంజనేయులు , వ్యవసాయ శాఖ అధికారులు షేక్షావలి, శ్రీ కృష్ణారెడ్డి, శ్రీ విజయ జ్యోతి శేఖర్, టెక్నికల్ ఏవో శ్రీమతి కలిమున్నేసా, పట్టణ మహిళా ప్రధాన కార్యదర్శి డాక్టర్ వనజ గారు, ఆర్ట్ శీను, బ్రాహ్మణకొట్కూరు ఉదయ్ కిరణ్ రెడ్డి, రఘు రెడ్డి, శ్రీనివాసులు, భాస్కర్ రెడ్డి, కొణిదెల నవీన్, భాస్కర్ రెడ్డి, పాలమర్రి రాజు, ప్రాతకోట వెంకటరెడ్డి, వలీ, వెంకట స్వామి, తిమ్మాపురం నాగన్న దామగట్ల రత్నం, నాగన్న, శాసనకోట వెంకటేశ్వర్లు బిజినవేముల మహేష్, ఇతర వైసిపి నాయకులు కార్యకర్తలు పాల్గొనడం జరిగింది.

## జగ్గంపేట పోలీస్ స్టేషన్ నందు వై. సీ. పి. నాయకులపై జనసేన నాయకుల పిర్యాదు



జగ్గంపేట ప్రజాపాలన ప్రతినిధి :జనసేన పార్టీ అధినేత పవన్ కళ్యాణ్ మరియు వారి కుటుంబ సభ్యులపై వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ నాయకులు చేస్తున్న వ్యక్తిగత విమర్శలపై ఈరోజు జగ్గంపేట మండల జనసేన సైనికులమంతా కలిసి ముక్తకంఠంతో ఖండిస్తున్నాము. అలాగే వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ నాయకులపై జగ్గంపేట పోలీస్ స్టేషన్ లో సబ్ ఇన్ స్పెక్టర్ విద్యాసాగర్ గారికి కంప్లైంట్ ఇవ్వడం జరిగింది.జిల్లా కార్యదర్శి బుదిరెడ్డి శ్రీనివాస్ మండలాధ్యక్షులు మరిసే రామ కృష్ణ మాట్లాడుతూ ఈ ప్రభుత్వానికి ప్రజా సేవ చేయడం చేతకాక ప్రజా సమస్యలు తెలుసుకుంటున్న పవన్ కళ్యాణ్ ని రాజకీయపరంగా ఎదిరించే దమ్ము ధైర్యం లేక పవన్ కళ్యాణ్ ప్రజలలో తిరిగితే వీళ్ళ తప్పులు బయటకు లాగుతున్నాడని భయంతో ఇలాంటి వ్యక్తిగత మరియు కుటుంబ సభ్యులపై అసభ్యకర వాక్యలుచేస్తూ, లేనిపోవి ఆరోపణలు చేస్తూ వాటిని ప్రసారం చేసి మీ నీచ ప్రవర్తిని బయట పెడుతున్నారు. వైసీపీ నాయకులే కాకుండా వైయస్సార్ పార్టీ అధినేత రాష్ట్ర ముఖ్యమంత్రి కూడా అదే ధోరణిలో వెళ్తున్నారు. అమ్మ ఒడి కార్యక్రమంలో చిన్నారులు ఎదుట పవన్ కళ్యాణ్ పై వ్యక్తిగత విమర్శలు చేస్తూ అసభ్యకర పదజాలాలు ప్రయోగిస్తూ ప్రసంగం కొనసాగించారన్నారుకార్యక్రమంలో నియోజకవర్గ నాయకులు పాలిశెట్టి సతీష్, మండల మహిళా అధ్యక్షురాలు లంకపల్లి భవాని, మండల యువత అధ్యక్షులు మొగలి గంగాధర్, మండల ఉపాధ్యక్షులు తోలాటి ఆదినారాయణ, జట్ల వీరభద్ర, తుమ్మల పనింద్ర, మనోజ్, మరిసే శ్రీనివాస్ జన సైనికులు తదితరులు పాల్గొన్నారు

## వై.ఎస్.ఆర్ ఆశయ సాధనకు కృషి చేయాలి



నరసాపురం, జూలై 8 (ప్రజాపాలన ప్రతినిధి) :దివంగత ముఖ్యమంత్రి డాక్టర్ వైయస్ రాజశేఖరరెడ్డి 74వ జయంతి సందర్భంగా శనివారం స్థానిక చీఫ్ విప్ క్యాంపు కార్యాలయం, స్టీమర్ రోడ్డులోని వైయస్సార్ విగ్రహాలకు ప్రభుత్వ చీఫ్ విప్ ముదునూరి ప్రసాదరాజు పూలమాలలు వేసి నివాళు లర్పించారు. అనంతరం మున్సిపల్ ఆఫీసులో ఏర్పాటుచేసిన వై.యస్ రాజశేఖరరెడ్డి విగ్రహాన్ని ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ దివంగత నేత వైయస్ రాజశేఖరరెడ్డి హయాంలో పురపాలక సంఘం భవనం నిర్మించామని గుర్తు చేసుకున్నారు. ఆయన స్మృతిగా ఈ కార్యాలయ ప్రాంగణంలో విగ్రహాన్ని ఏర్పాటు చేయడం మంచి కార్యక్రమమని అన్నారు. ముఖ్యమంత్రిగా వైయస్ రాజశేఖర్ రెడ్డి రాష్ట్రానికి అందించిన సేవలను ఈ సందర్భంగా స్మరించుకున్నారు. ఆయన అశయ సాధనకు రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి నిరంతరం శ్రమిస్తున్నారని ప్రజలకు సంక్షేమం, అభివృద్ధి సమపాళ్లలో నడిపిస్తున్నారని అన్నారు. ప్రజా ప్రతినిధులు దివంగత నేత వైయస్ రాజశేఖరరెడ్డిని స్ఫూర్తిగా తీసుకొని ప్రజలకు మెరుగైన సేవలు అందించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఎంబీసీ చైర్మన్ పెండ్ర వీరన్న, రాష్ట్ర కనీస వేతనాల కమిటీ చైర్ పర్సన్ బర్రె లీలా, వన్నెకుల క్షత్రియ కార్పొరేషన్ డైరెక్టర్ బంధన పూర్ణచంద్రరావు, ఏఎంసీ చైర్మన్ గుబ్బల రాధాకృష్ణ, మున్సిపల్ చైర్ పర్సన్ బర్రె శ్రీ వెంకటరమణ, వైస్ చైర్మన్ కొత్తపల్లి భుజంగరాయుడు, వైస్ చైర్ పర్సన్ కామన నాగిని, జడ్పిటిసి బొక్కా రాధాకృష్ణ, పలువురు పార్టీ నాయకులు పాల్గొన్నారు.

## జగ్గంపేటలో ఘనంగా లోకేష్ యువ గళం 150రోజులు వేడుకలు



జగ్గంపేట ప్రజాపాలన ప్రతినిధి: కాకినాడ జిల్లా జగ్గంపేట జూలై 8: స్థానిక తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో గండేపల్లి, జగ్గంపేట మండలాల తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు పోతుల మోహనరావు, మారిశెట్టి భద్రం ఆధ్వర్యంలో జాతీయ తెలుగుదేశం పార్టీ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్ చేపట్టిన యువ గళం పాదయాత్ర 150 రోజులు పూర్తిచేసుకుని 1900 కిలోమీటర్లు పాదయాత్ర చేసిన లోకేష్ కు అభినందనలు తెలియజేస్తూ ఘనంగా వేడుక నిర్వహించారు. ఈ కార్యక్రమానికి రాష్ట్ర తెలుగుదేశం పార్టీ ఉపాధ్యక్షులు జ్యోతుల నెహ్రూ, నెహ్రూ మనవడు నవీన్ తనయుడు జ్యోతులఅనీష్ నెహ్రూ హాజరై కేక్ కట్ చేసి కార్యకర్తలకు నాయకులకు అభిమానులకు స్వీట్లు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా పోతుల మోహనరావు, మారిశెట్టి భద్రం లో మాట్లాడుతూ ప్రజా సమస్యలు తెలుసుకోవడానికి వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ చేస్తున్న రాక్షస పరిపాలన ప్రజా వ్యతిరేక విధానాలను దండగడుతూ ఒక చారిత్రాత్మక నిర్ణయం యువ గళం పాదయాత్రతో తీసుకుని తెలుగుదేశం పార్టీకి ఒక బూస్ట్ అందిస్తున్న నారా లోకేష్ పాదయాత్ర ఈరోజు వైసీపీ నుంచి వలసలు ప్రారంభమయ్యాయని కడప, నెల్లూరు, చిత్తూరు వంటి జిల్లాలనుంచి అనేకమంది తెలుగుదేశం పార్టీలో చేరుతున్నారని దానికి నిదర్శనం యువ గళం పాదయాత్ర ప్రజాస్పందనేని అన్నారు. ఈ కార్యక్రమంలో కాకినాడ జిల్లా తెలుగుదేశం పార్టీ ఉపాధ్యక్షులు కోర్పు సాయి తేజ, రాష్ట్ర వాణిజ్య విభాగం అధికార ప్రతినిధి కొత్త కొండబాబు జాతీయ టిఎన్టిఈసి కార్యనిర్వాహ కార్యదర్శి దాపర్తి సీతారామయ్య, జిల్లా విభిన్న ప్రతిభావంతుల అధ్యక్షులు మండపాక అప్పన్న దొర, తాతినేని నాగేశ్వరరావు, అల్లు అంజిబాబు, ముత్యాల సత్యనారాయణ, కోడూరి సత్యనారాయణ, పిండి రెడ్డమ్మ, కాకర్ల కృష్ణాజి తదితరులు పాల్గొన్నారు

## కోడుమూరు గూడూరు రోడ్డు వెంటనే వెయ్యాలని సంతకాల సేకరణ



కోడుమూరు ప్రజాపాలన ప్రతినిధి : గూడూరు నుండి చనుగొండ్ల మీదుగా కోడుమూరు వరకు రోడ్డు నిర్మాణ పనులు వెంటనే చేపట్టాలని శనివారం నాడు చనగండ్ల గ్రామంలో సిపిఎం పార్టీ ఆధ్వర్యంలో బస్టాండ్ సెంటర్లో ప్రజలతో సంతకాల సేకరణ కార్యక్రమం చేపట్టారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా సిపిఎం మండల కార్యదర్శి జే మోహన్ పాల్గొని ఆయన మాట్లాడుతూ గూడూరు చనగొండ్ల మీదుగా కోడుమూరు వరకు ఉన్న రహదారి గుంతల మయమైందని 15 సంవత్సరాల క్రితం రోడ్డు వేశారని వేసిన సంవత్సరానికి వర్షాలు కారణంగా గుంతలు ఏర్పడ్డాయని ఇప్పటివరకు రోడ్డు నిర్మాణం పనులు చేపట్టలేదని అన్నారు. ఈ మార్గంలో ప్రజలు పేషెంట్లు గర్భిణీలు బాలింతలు ప్రయాణించాలంటే తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని అన్నారు. గతంలో చనుగొండ్ల గ్రామంలో నిండు గర్భిణీ కాన్పు కోసం హాస్పిటల్ కు వెళ్లే లోపు మార్గం మధ్యలోనే అంబులెన్స్ లోనే ప్రస్తరించిందని గతంలో ఆర్టీసీ వాళ్ళు ఈ రోడ్డు మార్గాన్ని రెండు బస్సులు నడిపే వారని రోడ్డు మొత్తం గుంతల మయం కావడంతో ఆఫీస్ వారు బస్సులు నడపకపోవడంతో విద్యార్థులు చనుగొండ్ల గ్రామ ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని రోడ్డు సమస్యలను జూన్ నెలలో చనగండ్ల గ్రామంలో గడప గడప కార్యక్రమంలో కోడుమూరు ఎమ్మెల్యే సుధాకర్ దృష్టికి సిపిఎం పార్టీ తీసుకొని వెళ్ళామని నాడు ఎమ్మెల్యే పది రోజుల్లో రోడ్డు నిర్మాణ పనులు చేపడతామని ప్రజల సాక్షిగా హామీ ఇచ్చారని తెలిపారు. ఇప్పుడు 20 రోజులు దాటినా కూడా రోడ్డు గురించి ఎమ్మెల్యే గారు అధికారులు గానీ స్పందించడం లేదని ఈ గ్రామంలో మండల అధ్యక్షురాలు ఎంపీపీ ఉన్న ప్రజలు ఇంతలా ఇబ్బందులు పడుతున్న ఆమె కూడా స్పందించడం లేదని అన్నారు. ఈ విధంగా పాలకులు చనుగొండ్ల గ్రామ ప్రజలు ఇబ్బందులు పడుతున్న పట్టించుకోకపోవడం దుర్మార్గమని ఇప్పటికైనా కోడుమూరు ఎమ్మెల్యే సుధాకర్ గూడూరు మండల అధ్యక్షురాలు ఎంపీపీ మరియు అధికారులు స్పందించి వెంటనే గూడూరు నుండి చనగుండ్ల మీదుగా కోడుమూరు వరకు రోడ్డు నిర్మాణం పనులు చేపట్టాలని లేనిపక్షంలో గ్రామ ప్రజలు ఐక్యం చేసి పెద్ద ఎత్తున ఉద్యమాలు చేపడతామని వారు హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో సిపిఎం నాయకులు మాధవ కృష్ణయ్య, కోటయ్య, రామాంజనేయులు, సుధాకర్ రంగ నాయుడు డివైఎఫ్ఐ నాయకులు రమేష్, రంగడు ఉపేంద్ర, మహేంద్ర, తదితరు కార్మికులు పాల్గొన్నారు.

## వై.యస్.రాజశేఖర్ రెడ్డి జయంతి సందర్భంగా రైతులకు సన్మాన సభ ఏర్పాటు




బాపట్ల జిల్లా ప్రజా పాలన జూలై 8 :బాపట్ల వ్యవసాయ కళాశాలలో ఘనంగా రైతు దినోత్సవంబాపట్ల వ్యవసాయ కళాశాల రైతుల కోసం స్థాపించబడిందని, రైతుల సంక్షేమం పట్ల బాధ్యత వహిస్తూ వారి అభ్యున్నతికి నిరంతర పరిశోధనల ద్వారా కృషి చేస్తుందని బాపట్ల వ్యవసాయ కళాశాల అసోసియేట్ డీన్ డా. వి. శ్రీనివాస రావు అన్నారు. వ్యవసాయ కళాశాలలో దివంగత ముఖ్యమంత్రి డా. వై.యస్. రాజశేఖర్ రెడ్డి జయంతి సందర్భంగా నిర్వహించబడిన రైతు దినోత్సవం సభలో ఆయన మాట్లాడుతూ రైతు దయాగుణం కలిగినవాడని, అటువంటి రైతు నేడు గడ్డు పరిస్థితులను ఎదుర్కొంటున్నాడన్నారు. మన రాష్ట్రంలో రైతు కుటుంబ నెలసరి ఆదాయం కేవలం పదివేల నాలుగు వందల రూపాయల మాత్రమేననీ, దేశంలోని ఇతర రాష్ట్రాలతో పోల్చుకుంటే ఇది చాలా తక్కువనీ, ఇంత దయనీయ పరిస్థితిని ఎదుర్కొంటున్న రైతులకు ప్రభుత్వం క్షేత్ర స్థాయిలో రైతు భరోసా కేంద్రాలను ఏర్పాటుచేయడం ద్వారా వారికి అండగా నిలిచిందన్నారు. రైతుల ఆదాయాన్ని రెట్టింపు చేయడానికి ఆచార్య ఎన్.జి. రంగ వ్యవసాయ విశ్వ విద్యాలయం ద్వారా అనేక పరిశోధనలు జరుగుతున్నాయన్నారు. బాపట్ల వ్యవసాయ కళాశాల క్షేత్రం ద్వారా సృష్టించబడిన నాలుగు రకాల వరి విత్తనాలు రైతులకు లాభదాయకమైన దిగుబడినిస్తుండడంతో వీటికి జాతీయ స్థాయిలో గుర్తింపు లభించిందని, తద్వారా రైతులు ఆర్థికంగా ఎదిగేందుకు వ్యవసాయ విశ్వ విద్యాలయం కృషి చేస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో తొలుత డా. వై.యస్. రాజశేఖర రెడ్డి చిత్రపటానికి పుష్పమాలలతో ఘనంగా నివాళి అర్పించారు. ఈ కార్యక్రమాన్ని ఎన్.ఎస్.ఎస్. అధికారి డా.కె.శ్రీనివాసులు ప్రారంభించగా, సీనియర్ ప్రొఫెసర్ డా. బి. విజయాభినందన, కళాశాల క్షేత్ర ప్రిన్సిపల్ సైంటిస్ట్ డా. ఎస్.ప్రతిభశ్రీ, డా. మంగం రవి బాబు తదితరులు ప్రసంగించారు. అనంతరం తిరుపతి రాయుడు జమ్ములపాలెం, బి.వెంకటేశ్వర్లు, ఎం.పాల్ మరియు కె.ముక్కంటి (పేరలి) గ్రామాలకు చెందిన రైతులను ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో అధ్యాపకులు, అధ్యాపకేతర సిబ్బంది, విద్యార్థినీ విద్యార్థులు, పలువురు రైతులు డా. సి. సంధ్యారాణి వందన సమర్పణ చేశారు.

## గ్రీన్ అంబాసిడర్స్ కు పెండింగ్లో ఉన్నటువంటి జీతాలను వెంటనే మంజూరు చేయాలి: సిఐటియు



ఆదోని ప్రజాపాలన ప్రతినిధి: మండలం పరిధిలో పెద్ద హరివన గ్రామ పంచాయతీ పరిధిలో పనిచేస్తున్న పంచాయతీ కార్మికులు(గ్రీన్ అంబాసిడర్స్) వేతనాలు చెల్లించాలని సిఐటియు మండల ఉపాధ్యక్షులు బి.తిక్కప్ప, డివైఎఫ్ఐ మండల ఉపాధ్యక్షులు చిరంజీవి డిమాండ్ చేశారు. ఈ దినం పెద్ద హరివనం కార్మికుల సమస్యలను వారు అడిగి తెలుసుకోవడం జరిగింది. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పంచాయతీ కార్మికులకు కొన్ని నెలల పైగా కార్మికులకు జీతాలు పెండింగ్ లో ఉన్నాయని ఆవేదన వ్యక్తం చేశారు. ఏ అధికారి కూడా మా గురించి ఆలోచించడం లేదని, జీతాలు అడిగిన పట్టించుకునే నాదుడే కరువయ్యారని అన్నారు.ఇప్పటికైనా అధికారులు ఉంటేనే స్పందించి పంచాయతీ కార్మికులకు పెండింగ్లో ఉన్నటువంటి జీతాలను మంజూరు చేయాలని సిఐటియుగా డిమాండ్ చేయడం జరిగింది. లేనిపక్షంలో మండల కార్యాలయం ముందు కార్మికులకు సమీకరించి సిఐటియు ఆధ్వర్యంలో ధర్నా నిర్వహిస్తామని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో సిఐటియు నాయకులు అబ్బాస్,భాషా, పంచాయతీ కార్మికులు డ్రైవర్ రాముడు, వీరేష్, లోకప్ప, రమేష్, గర్జప్ప తదితరులు పాల్గొన్నారు.

## మున్సిపల్ వర్కర్ కుటుంబాన్ని ఆదుకోవాలి: పి.నిర్మల



కర్నూలు ప్రజాపాలన ప్రతినిధి: కర్నూలు కార్పొరేషన్ : కర్నూలు కార్పొరేషన్ పరిధిలోని 16వ డివిజన్ వీకర్ సెక్షన్ కాలనీలో మున్సిపల్ వర్కర్ మునెమ్మ సచివాలయాన్ని శుభ్రం చేస్తున్న సందర్భంగా కరెంట్ షాక్ తగిలి ప్రభుత్వ జనరల్ హాస్పిటల్ లో అడ్మిట్ కావడం జరిగింది.కర్నూలు జిల్లా సిఐటియు శ్రామిక మహిళా కన్వీనర్ పి.నిర్మల విద్యుత్ షాకు గురైన మునమ్మను ఆసుపత్రికి పోయి పరమార్శించడం జరిగింది. ఈ సందర్భంగా పి.నిర్మల మాట్లాడుతూ సచివాలయంలో పనిచేస్తూ విద్యుత్ షాక్ కు గురి అయిన మునెమ్మ కుటుంబాన్ని ఆదుకోవడంలో మున్సిపల్ అధికారులు నిర్లక్ష్యంగా ఉన్నారని అన్నారు. విద్యుత్ షాక్ తగలడంతో చెయ్యి మొత్తం కందిపోయిందని ఆమెకు నెల రోజులు సెలవు ఇవ్వాలని కుటుంబానికి ఆర్థిక సాయం అందించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో తులసమ్మ, ఏసమ్మ, అయ్యమ్మ, రాజేశ్వరి, నాగేంద్ర, రుతమ్మ ఆమని తదితరులు పాల్గొన్నారు.

# మరణం లేని జననం వైఎస్సార్ ది: మంత్రి అంబటి



సత్తెనపల్లి ప్రజాపాలన ప్రతినిధి: సత్తెనపల్లి: మరణం లేని జననం వైయస్ రాజశేఖర్ రెడ్డిదని, ఆయన ప్రజల హృదయాలలో సుస్థిర స్థానం పొందారని రాష్ట్ర జలవనరుల శాఖా మాత్యులు అంబటి రాంబాబు అన్నారు. శనివారం రామకృష్ణాపురం లోని డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ సాంఘిక సంక్షేమ బాలికల గురుకుల పాఠశాలలో డాక్టర్ వైయస్సార్ రాజశేఖర్ రెడ్డి 74వ జయంతిని పురస్కరించుకొని జరిగిన పుస్తక పంపిణీ కార్యక్రమంలో ఆయన ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా మంత్రి అంబటి మాట్లాడుతూ పేద వర్గాల విద్యాభివృద్ధి కోసం సంకల్పసిద్ధితో ఆలోచించి ఫీజురియంబర్స్మెంట్ పథకాన్ని ప్రవేశపెట్టిన మహనీయుడు వైయస్సార్ అన్నారు. ఈ పథకంతో ఎంతోమంది పేదలు నాణ్యమైన, మెరుగైన ఉన్నత విద్యను అభ్యసించారని గుర్తు చేశారు. ఆయన తనయుడు వైయస్ జగన్మోహన్ రెడ్డి కూడా విద్యా, వైద్య రంగాలపై ప్రత్యేక దృష్టి సారించారన్నారు నాడు- నేడు పథకంతో విద్యాలయాల రూపులేఖ రు మార్చి వేశారని గుర్తు చేశారు. ఉన్న వనరులను, వసతులను ఉపయోగించుకొని ఉపాధ్యాయులు, సిబ్బంది చిత్తశుద్ధితో, సేవా దృక్పథంతో పనిచేయాలని సూచించారు. బాలికలు ఎందులోనూ తక్కువ కాదని కష్టపడి చదివి పోటీ తత్వంతో రాణించాలన్నారు. విద్యార్థులు నిర్వహించిన సాంస్కృతిక కార్యక్రమాలు అలరించాయి. ముందుగా వైయస్సార్ చిత్రపటానికి పూలమాలవేసి నివాళులర్పించారు. ఉమ్మడి గుంటూరు జిల్లా బిఆర్ అంబేద్కర్ ఏపీ ఎస్ డబ్ల్యూ ఆర్ ఎస్ పాఠశాలల సమన్వయకర్త పద్మజ విద్యార్థులను ఉద్దేశించి ప్రసంగించారు. పుస్తకాల పంపిణీ కార్యక్రమంలో పాల్గొన్న మంత్రి అంబటి కి ఆమె కృతజ్ఞతలు తెలియజేశారు.. కార్యక్రమంలో రూరల్ మండల కన్వీనర్ రాయపాటి పురుషోత్తమరావు, ఎఎంసి చైర్మన్ పెండెం బాబురావు, మున్సిపల్ నాయకులు చల్లంచర్ల సాంబశివరావు, పట్టణ కన్వీనర్ సహారా మౌలాలి , మున్సిపల్ వైస్ చైర్మన్ నాగూర్ మీరాన్, రాష్ట్ర రైతు సలహా మండల సభ్యులు కళ్ళం విజయభాస్కర రెడ్డి, పక్కాల సూరిబాబు, పల్నాడు జిల్లా వాణిజ్య విభాగం అధ్యక్షులు అచ్యుత శివప్రసాద్, ఎస్సీ సెల్ అధ్యక్షులు చిలకా జైపాల్ మండల ఎస్సీ సెల్ నాయకులు నందిగం యలమంద,యూనస్ బాలికల కళాశాల ప్రిన్సిపల్ శైలజ బాలుర కళాశాల ప్రిన్సిపాల్ జాన్సన్, ఆయా పాఠశాలల సిబ్బంది, విద్యార్థులు తదితరులున్నారు.

## వైఎస్ఆర్‌కు సర్పంచ్ ఘనంగా నివాళి





రాజుపాలెం ప్రజాపాలన :శ్రామికులకు శక్తిగా... రైతులకు వెన్నుముకగా ...ప్రతి ఒక్కరి గుండెల్లో దేవునిగా కీర్తించబడుతున్న మహనీయుడు డాక్టర్ వైఎస్ఆర్.రాజన్న గురించి రాయటానికి అక్షరాలు సరిపోవు...రాజన్న గురించి చెప్పటానికి మాటలు సరి పోవు... రాజన్న దయను, మానవత్వాన్ని కొలవటానికి ఈ విశ్వం సరిపోదు ప్రజల కోసం పుట్టి ,ప్రజల పక్షాన నిలిచిప్రజలతో కలిసే పయనంలో అశువులు బాసిన అందరి బంధువు దివంగత నేత డాక్టర్ వైయస్ రాజశేఖర్ రెడ్డి. అందుకనే డాక్టర్ వైయస్ రాజశేఖర్ రెడ్డి గారిది మరణం లేని జననంగా చరిత్రలో నిలిచిపోయారు. శనివారం వైఎస్సార్ 74 వ జయంతి పుష్కరించుకుంటున్న సందర్భంగా ఆయనను స్మరించుకుంటూ అనుపాలెం గ్రామ సచివాలయం దగ్గర రాజశేఖర్ రెడ్డి విగ్రహానికి సర్పంచ్ శ్రీమతి సానికొమ్ము వెంకటసుబ్బమ్మ శ్రీనివాస్ రెడ్డి పూలమాలలు వేసి ఘన నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో గ్రామ అభివృద్ధి కమిటీ చైర్మన్ మార్కెట్ డైరెక్టర్ నల్లగొర్ల తిరుపతమ్మ అంజయ్య మాజీ మార్కెట్ డైరెక్టర్ అన్నపరెడ్డి జగన్మోహన్ రెడ్డి, పంచాయతీ వార్డు నెంబర్లు మాజీ ఎంపీటీసీలు వీర్లా వెంకటస్వామి, శ్రీనివాసరావు, సచివాలయం కన్వీనర్లు అన్నపురెడ్డి వేణుగోపాల్ రెడ్డి, ఆలా బ్రహ్మయ్య, కోమేర అనిత ,రాజుపాలెం మండలం సోషల్ మీడియా కన్వీనర్ గుండా మణిదీప్, మాజీ వైస్ ప్రెసిడెంట్ తోట రఘునాథరావు ,జిల్లా పరిషత్ చైర్మన్ గోవిందు శ్రీలక్ష్మి, %పీూఖూ% స్కూల్ చైర్మన్ నల్లగోర్ల సురేష్ ,మాజీ చైర్మన్ కారుమాంచి శ్రీను, గ్రామ వాలంటీర్స్ వైఎస్ఆర్ పార్టీ కార్యకర్తలు అభిమానులు గ్రామ పెద్దలు తదితరులు పాల్గొన్నారు.

## పేదవాడి గుండె చప్పుడు వైయస్సార్: మంత్రి అంబటి



సత్తెనపల్లి ప్రజాపాలన ప్రతినిధి: పేదవాడి గుండెచప్పుడు , సంక్షేమ పథకాల బ్రాండ్ అంబాసిడర్ వైయస్ రాజశేఖర్ రెడ్డి అని రాష్ట్ర జలవనరుల శాఖా మాత్యులు అంబటి రాంబాబు కొనియాడారు. శనివారం జనహృదయనేత వైయస్ రాజశేఖర్ రెడ్డి 74వ జయంతిని పురస్కరించుకొని జరిగిన కార్యక్రమములో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొని ప్రసంగించారు. ముందుగా పట్టణ వైఎస్ఆర్సిపి కార్యాలయంలో రాజశేఖర్ రెడ్డి విగ్రహానికి పూలమాలవేసి నివాళులర్పించారు. అనంతరం 13వ వార్డులో ఉన్న విగ్రహానికి, గ్రంథాలయం, తాలూకా సెంటర్, రైల్వే గేట్, వద్దన్న విగ్రహాలకు పూలమాలలు వేసి నివాళులర్పించారు. పార్టీ కార్యాలయంలో భారీ కేకును కట్ చేసి నాయకులకు తినిపించి శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా మంత్రి అంబటి మాట్లాడుతూ వైయస్సార్ ప్రజల హృదయాలలో సుస్థిరంగా నిలిచిపోయారన్నారు. సంక్షేమ పథకాల అమలులో వైయస్ రాజశేఖర్ రెడ్డి రెండు అడుగులు ముందుకు వేస్తే ఆయన తనయుడు యువ ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి వందడుగులు ముందుకేసి పారదర్శక, సంక్షేమ, సుపరిపాలనను అందుస్తున్నారన్నారు.వైఎస్ రాజశేఖర్ రెడ్డి ని పేదల సీఎంగా నిలబెట్టింది ఆయన అమలు చేసిన సంక్షేమ పథకాలే. రైతులకు ఉచిత విద్యుత్, ఆరోగ్య శ్రీ, ఫీజు రియింబర్స్మెంట్, 108 అంబులెన్స్ సేవలు లాంటి అనేక సంక్షేమ పథకాలను వైఎస్ ప్రవేశపెట్టారు. రైతు రుణమాఫీలో, ఇందిరమ్మ ఇళ్లు అందడంలో, ఫించన్ల మొత్తాన్ని పెంచడంలో ఆయన కీలక పాత్ర పోషించారు. వైఎస్ ప్రవేశపెట్టిన పథకాలే ప్రజల గుండెల్లో ఆయన్ను చిరస్మరణీయుణ్ని చేశాయన్నారు. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్లో సంక్షేమ పథకాల రూపకల్పన, అమలు, నిర్వహణలో వైయస్ ఆర్ కు పూర్వం , వైయస్సార్ శకం అని ప్రస్తావించడం లో ఎలాంటి అతిశయోక్తి లేదని కొనియాడారు.అనంతరం ప్రభుత్వ ఏరియా వైద్యశాలలో రోగులకు పండ్లు పంపిణీ చేశారు.కార్యక్రమములో మున్సిపల్ నాయకులు చర్లంచర్ల సాంబశివరావు, వైస్ చైర్మన్ లు షేక్ నాగూర్ మీరాన్, కోటేశ్వరావు నాయక్, ఏఎంసీ చైర్మన్ పెండెం బాబురావు, పట్టణ కన్వీనర్ సహారా మౌలాలి ,రూరల్ కన్వీనర్ రాయపాటి పురుషోత్తం రావు, పక్కాల సూరిబాబు, పల్నాడు జిల్లా వాణిజ్య విభాగం అధ్యక్షులు అధ్యక్ష అచ్యుత శివప్రసాద్, ఎస్సీ సెల్ అధ్యక్షులు చిలక జైపాల్, సొసైటీ చైర్మన్ నాలబోతు శివనారాయణ, పలువురు కౌన్సిలర్లు, ప్రజాప్రతినిధులు, నాయకులు, స్థానిక పెద్దలు తదితరులు ఉన్నారు.

# మరణం లేని జననం డాక్టర్ వైఎస్ఆర్







రాజుపాలెం ప్రజాపాలన ప్రతినిధి: రాజన్న గురించి రాయటానికి అక్షరాలు సరిపోవు...రాజన్న గురించి చెప్పటానికి మాటలు సరిపోవు...రాజన్న దయను,మానవత్వాన్ని కొలవటానికి ఈ విశ్వం సరిపోదు ప్రజల కోసం పుట్టి ,ప్రజల పక్షాన నిలిచిప్రజలతో కలిసే పయనంలో అశువులు బాసిన అందరి బంధువు దివంగత నేత డాక్టర్ వైయస్ రాజశేఖర్ రెడ్డి.అందుకనే డాక్టర్ వైయస్ రాజశేఖర్ రెడ్డి గారిది మరణం లేని జననంగా చరిత్రలో నిలిచిపోయారు. శనివారం వైఎస్సార్ 74 వ జయంతి పుష్కరించుకుంటున్న సందర్భంగా ఆయనను స్మరించుకుంటూ అనుపాలెం గ్రామ సచివాలయం దగ్గర రాజశేఖర్ రెడ్డి విగ్రహానికి సర్పంచ్ శ్రీమతి సానికొమ్ము వెంకటసుబ్బమ్మ శ్రీనివాస్ రెడ్డి పూలమాలలు వేసి ఘన నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో గ్రామ అభివృద్ధి కమిటీ చైర్మన్ మార్కెట్ డైరెక్టర్ నల్లగొర్ల తిరుపతమ్మ అంజయ్య మాజీ మార్కెట్ డైరెక్టర్ అన్నపరెడ్డి జగన్మోహన్ రెడ్డి, పంచాయతీ వార్డు నెంబర్లు మాజీ ఎంపీటీసీలు వీర్లా వెంకటస్వామి, శ్రీనివాసరావు, సచివాలయం కన్వీనర్లు అన్నపురెడ్డి వేణుగోపాల్ రెడ్డి, ఆలా బ్రహ్మయ్య, కోమేర అనిత ,రాజుపాలెం మండలం సోషల్ మీడియా కన్వీనర్ గుండా మణిదీప్, మాజీ వైస్ ప్రెసిడెంట్ తోట రఘునాథరావు ,జిల్లా పరిషత్ చైర్మన్ గోవిందు శ్రీలక్ష్మి, MPUP స్కూల్ చైర్మన్ నల్లగోర్ల సురేష్ ,మాజీ చైర్మన్ కారుమాంచి శ్రీను, గ్రామ వాలంటీర్స్ వైఎస్ఆర్ పార్టీ కార్యకర్తలు అభిమానులు గ్రామ పెద్దలు తదితరులు పాల్గొన్నారు.

## మరపురాని మహానేత వై యస్ ఆర్: ఒమ్మి రఘురామ్



పేదల ఆరాధ్యదైవంగా, మరపురాని మహానేతగా రాష్ట్ర ప్రజల మనసులో చిరస్థాయిగా నిలిచిన నేత స్వర్గీయ వై యస్ రాజశేఖరరెడ్డి అని వై యస్ ఆర్ సేవాదళ్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి, రామచంద్రాపురం పార్టీ పరిశీలకులు ఒమ్మి రఘురామ్ అన్నారు,ఈరోజు వై యస్ ఆర్ 74 వ జయంతిని పురస్కరించుకుని ఆయన జగ్గంపేట లో వై యస్ ఆర్ విగ్రహాలకు పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. స్వీట్స్ పంచి శుభాకాంక్షలు తెలియజేశారు. గోకవరం రోడ్డు లో, జగ్గంపేట ప్రధాన కూడలిలో, జయగారి వీధిలో, శెట్టిబలిజ పేట టవర్ కాలనీలో రాజశేఖరరెడ్డి గారి విగ్రహాలకు పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. రఘురామ్ మాట్లాడుతూ వై యస్ ఆర్ ఎన్నో సంక్షేమ కార్యక్రమాల ద్వారా ప్రజలకు మేలు చేసారని, ఆరోగ్య శ్రీ, 108, ఫీజు రీఎంబెర్స్మెంట్, రైతు రుణమాఫీ, సాగునీటి ప్రాజెక్టులు ఇలా చెప్పుకు పోతే ఎన్నో పథకాల ద్వారా పేదల హృదయాలలో కొలువై ఉన్నారన్నారు. ప్రతి ఇంటిలో ఆయన ఫోటో ఉంటుందని, ఆయన కుమారుడు జగన్ ఆయన బాటలో నడుస్తూ తండ్రిని మించిన పాలన అందిస్తున్నారన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీటీసీలు గొల్లపల్లి శ్రీను, ఆకుల శ్రీధర్, చెరుకూరి జయరాజు, మండల సేవాదళ్ కన్వీనర్ కిలపర్తి వీరబాబు, నీలపల్లి అప్పారావు,పచ్చిపులుసు వీరబాబు, దత్తి శ్రీనివాసు, బంటు బుజ్జిబాబు,కొల్లు ఏసు, బత్తిన అశోక్,కమ్మరి సూరిబాబు, కట్టు రాజు, ఇసరపు సురేష్, వైభోగుల దుర్గాప్రసాద్, ద్వారా సత్తిబాబు,నక్కా వీర బ్రహ్మం,అడబాల శ్రీను,తదితరులు పాల్గొన్నారు.

# దివంగత నేత వైయస్సార్ జయంతి వేడుకలు



భీమిలి ప్రజాపాలన ప్రతినిధి జూలై 8:మహా నేత శ్రీ డా వైఎస్ రాజశేఖర్ రెడ్డి గారి 74 వా జన్మదినం సందర్భంగా గంభీరం పంచాయితీ బీసీ కాలనీ వద్ద నున్న ఆయన విగ్రహానికి వైస్ ఎంపీపీ బోట్ట ధనలక్ష్మి రామకృష్ణ, ఎక్స్ ఎం పి టి సి ఉప్పాడ సూర్ రెడ్డి, మండల యువజన నాయకుడు మామిడి కిరణ, వర్షం వెంకట్,నరేష్ తదితరులు పాల్గొన్నారు ఈ క్రమంలో బట్ట రామకృష్ణ మాట్లాడుతూ దేవంగత నేత వైయస్ రాజశేఖర్ రెడ్డి గారు ప్రవేశపెట్టిన సేవలు అత్యద్భుతం అటువంటి మహానీయుడు మన మధ్యన లేకపోవడం బాధాకరమైన విషయం గా చింతిస్తు అయితే దేహానికి మరణం ఉండొచ్చు గాని చేసే సేవకు మరణం లేదని ఆయన చూసి చెప్పొచ్చు ఎందుకంటే పెన్షన్ లో గాని ఆరోగ్యశ్రీ పథకం గాని అంబులెన్స్ కని ఆయన చేసినటువంటి సేవలు అమోఘం అపూర్వం అని ఆయన గొప్పతనాన్ని వివరిస్తూ జోహార్ వైయస్సార్ నినాదాలతో ఆయన్ని స్మరించుకున్నారు

## ఘనంగా వైఎస్సార్ జయంతి వేడుకలు



మచిలీపట్నం, టౌన్ జులై 8 ప్రజాపాలన :మాజీ ముఖ్యమంత్రి స్వర్గీయడాక్టర్ వైయస్ రాజశేఖర్ రెడ్డి జయంతి వేడుకలు నగరంలో పలు కూడళ్లలో ఘనంగా నిర్వహించి ఆ మహానేతకు ఘన నివాళులు అర్పించారు. రామానాయుడు పేట వైఎస్ఆర్సిపి పార్టీ కార్యాలయంలో కృష్ణ ,గుంటూరు రీజియన్ యువజన విభాగ నాయకులు పేర్ని కృష్ణమూర్తి (కిట్టు) ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా కిట్టు మాట్లాడుతూ డాక్టర్ వైయస్ రాజశేఖర్ రెడ్డి మన మధ్య లేకపోయినా, ఆ మహనీయుని సంక్షేమ పథకాలను, పాలనను ప్రజలు ఎప్పటికీ మర్చిపోలేరన్నారు. డాక్టర్ వైయస్ రాజశేఖర్ రెడ్డి పార్టీలకు అతీతంగా ప్రజా పాలన చేసి నిజమైన నాయకుడిగా ప్రజల గుండెల్లో ఇప్పటికీ కొలువై ఉన్నారన్నారు. రాజశేఖర్ రెడ్డి ముఖ్యమంత్రిగా ఉన్న కాలంలో ఫీజు రీయెంబర్స్ మెంట్ , ఆరోగ్య శ్రీ పథకాల ద్వారా పేదల గుండెల్లో చిరస్థాయిగా నిలిచిపోయారని అన్నారు. ఆ మహనీయుడు భౌతికంగా మన మధ్య లేకపోయినా ప్రజా హృదయాల్లో చిరస్థాయిగా నిలిచిపోయారని కిట్టు అన్నారు. స్థానిక వై.సి.పి. కార్యాలయం తో బాటు జిల్లా కోర్టు సెంటర్ వద్ద రాజశేఖర రెడ్డి విగ్రహానికి పూలమాలలు వేసి ఆ మహనీయుని సేవలు స్మరించుకున్నారు. కేక్ కట్ చేసి వేడుక నిర్వహించారు.ఈ కార్యక్రమంలో నగర మేయర్ మోకా వెంకటేశ్వరమ్మ, డిప్యూటీ మేయర్ లంకా సూరిబాబు, కార్పొరేటర్లు కాగిత జవహర్ లాల్ , జోగి చిరంజీవి , నగర కార్పొరేటర్లు, పెద్ద ఎత్తున వై.సి.పి. నాయకులు ,కార్యకర్తలు పాల్గొన్నారు.

## వైఎస్సార్ పథకాలు దేశానికే మార్గనిర్దేశం: అవనిగడ్డ ఎమ్మెల్యే సింహాద్రి రమేష్ బాబు



అవనిగడ్డ జులై 8 ప్రజాపాలన :ఆరోగ్యశ్రీ,ఫీజ్ రీఎంబర్స్మెంట్, 108తో పాటు దివంగత ముఖ్యమంత్రి వైఎస్ రాజశేఖరరెడ్డి అమలు చేసిన ప్రజా సంక్షేమ పథకాలు దేశానికే మార్గనిర్ధేశమని శాసనసభ్యులు సింహాద్రి రమేష్ బాబు పేర్కొన్నారు.స్థానిక వైఎస్సార్సీపీ కార్యాయలంలో జరిగిన 74వ వైఎస్ఆర్ జయంతి కార్యక్రమం సందర్భంగా ఆయన విగ్రహానికి పూలయాల వేసి కేక్ కట్చేశారు.అపంతనం వంతెన సెంటర్లో వైఎస్ రాజశేఖరరెడ్డి విగ్రహానికి ఎమ్మెల్యే సింహాద్రి పూలమాలవేసి నివాళులర్పించారు.పార్టీ నాయకులు,అభిమానులకు ఆయన స్వీట్లు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే సింహాద్రి మాట్లాడుతూ పేదల ఎడల చిత్తశుద్ధితో వైఎస్ రాజశేఖరరెడ్డి పనిచేశారని,అందుకే ప్రపంచ వ్యాప్తంగా తెలుగు ప్రజలందరూ వైఎస్ఆర్కు నివాళులర్పిస్తున్నారని చెప్పారు.ఆయన ప్రవేశ పెట్టి ఆరోగ్యశ్రీ లక్షలాది మంది ప్రాణాలను కాపాడగా,రీఎంబర్స్మెంట్ పథకం ఎందరో పేదలకు ఉన్నత విద్యను అందించేలా చేసిందన్నారు.వైఎస్ హయాంలో ఏర్పాటు చేసిన 108 వైద్యసేవలు ప్రపంచ దేశాలకే ఆదర్శనీయమయ్యాయని చెప్పారు.ఆయన బాటలోనే తనయుడు వైఎస్ జగన్మోహన్ రెడ్డి అన్ని వర్గాల ప్రజలకు సంక్షేమ ఫలాలను అందిస్తూ దేశానికే ఆదర్శవంతమైన ముఖ్యమంత్రిగా పాలన సాగిస్తున్నారని ఎమ్మెల్యే సింహాద్రి కొనియాడారు.సచివాలయాల ఏర్పాటు,వలంటీర్ వ్యవస్థ.రైతు భరోసా కేంద్రాలు,ఫ్యామిలీ డాక్టర్,నాడు-నేడు,రైతు భరోసా వంటి పథకాల ద్వారా అన్ని వర్గాల ప్రజలకు మేలుచేసేలా పాలన సాగిస్తున్నారని చెప్పారు. అనంతరం ఎమ్మెల్యే సింహాద్రి రమేష్ బాబు స్థానిక ప్రభుత్వ ఏరియా వైద్యశాలలో రోగులకు పండ్లు,రొట్టెలు పంపిణీ చేశారు.ఈ కార్యక్రమంలో ఎఎంసి ఛైర్మన్ కొక్కిలిగడ్డ వీర వెంకటేశ్వరరావు, ఎంపీపీ తుంగల సుమతీదేవి. జెడ్పీటీసీ చింతలపూడి లక్ష్మీనారాయణ,సర్పంచ్ గొరుముచ్చు ఉమా,వైస్ ఎంపీపీలు పులిగడ్డ విచ్చేశ్వరరావు,దిడ్ల వెంకటేశ్వరరావు,వైఎస్సార్సీపీ నియోజకవర్గం అధికార ప్రతినిధి సింహాద్రి వెంకటేశ్వరరావు, మండల పార్టీ కన్వీనర్ రేపల్లె శ్రీనివాసరావు,మండల కోఆప్షన్ సభ్యులు షేక్ నజీర్ బాషా,ఉప సర్పంచ్ కోడూరు సత్యనారాయణ,ఎంపీటీసీలు అవనిగడ్డ స్వర్ణకుమారి,తోట గణేష్,మాజీ సర్పంచులు నలకుర్తి పృథ్వీరాజ్,సైకం బాబురావు,రాధా రంగా మిత్రమండలి దివి యూనిట్ అధ్యక్షులు రాజనాల మాణిక్యాలరావు,వైసీపీ నాయకులు అన్నపురెడ్డి వెంకటస్వామి,యూత్ నాయకులు చింతలపూడి బాల భాస్కరరావు,రైతు నాయకులు సామర్ల రాముడుతో పాటు పలువురు పార్టీ నాయకులు,కార్యకర్తలు పాల్గొన్నారు.

## పెడనలో ఘనంగా దివంగత ముఖ్యమంత్రి డాక్టర్ వైయస్ రాజశేఖర్ రెడ్డి 74వ జయంతి వేడుకలు



పెడన జులై 8 ప్రజాపాలన ప్రతినిధి:బైక్ ర్యాలీలో పాల్గొని స్వయంగా బైక్ నడుపుతూ ప్రతి కూడలిలో ఉన్న దివంగత మహానేత డాక్టర్ వైయస్ రాజశేఖర్ రెడ్డి విగ్రహాలకు భారీ బాణసంచ పేలుళ్ల మధ్య పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించిన రాష్ట్ర గృహ నిర్మాణ శాఖ మంత్రి గౌరవ జోగి రమేష్ మరియు వారి తనయుడు జోగి రాజీవ్ ,బందర్ రోడ్డు పెట్రోల్ బంక్ సమీపంలో ఉన్న దివంగత మహానేత వైయస్సార్ పార్క్ నుంచి తోటమూల వైఎస్ఆర్ విగ్రహం వరకు భారీ బ్యాక్ ర్యాలీలో నాయకులు కార్యకర్తలు మరియు యువత పెద్ద సంఖ్యలో కేరింతల మధ్య జోహార్ రాజశేఖర్ రెడ్డి నినాదాలు మధ్య అడుగడుగునా నీరాజనాలు. ఈ జయంతి వేడుకల్లో పెద్ద సంఖ్యలో పార్టీ ప్రజాప్రతినిధులు నాయకులు కార్యకర్తలు అభిమానులు మరియు యువత పాల్గొన్నారు.



## ఫైనల్ గా "గేమ్ చేంజర్" పై సాలిడ్ అప్డేట్!




గ్లోబల్ మెగా పవర్ స్టార్ రామ్ చరణ్ హీరోగా కియారా అద్వానీ హీరోయిన్ గా మావెరిక్ దర్శకుడు శంకర్ తెరకెక్కిస్తున్న మాసివ్ పాన్ ఇండియా చిత్రం "గేమ్ చేంజర్". మరి సినిమా స్టార్ట్ అయ్యిన తర్వాత ఈసారి వచ్చిన గ్యాప్ నే చాలా ఎక్కువ కాగా ఫ్యాన్స్ అయితే ఈ సినిమా షూట్ సహా ఇతర అప్డేట్స్ కోసం ఆసక్తిగా ఎదురు చూస్తూ వచ్చారు. పైగా ఆ మధ్య అయితే మేకర్స్ పై నెగిటివ్ ట్రెండ్ కూడా చేశారు. అయితే ఇక ఎట్టకేలకు ఈ సినిమాపై సాలిడ్ అప్డేట్ ఇప్పుడు తెలుస్తుంది. ఈ సినిమా బ్యాలన్స్ షూటింగ్ అయితే ఈ జూలై 10 లేదా 11 నుంచి రీస్టార్ట్ చేస్తున్నట్టుగా కన్ఫర్మ్ అయ్యింది. ఇక ఈ షెడ్యూల్ లో అయితే శంకర్ పలు భారీ యాక్షన్ సీక్వెన్స్ లు సహా పలు ఇంపార్టెంట్ సీక్వెన్స్ లను తెరకెక్కించనున్నారట. అలాగే షెడ్యూల్ అంతా కూడా హైదరాబాద్ లోనే ప్లాన్ చేయబడింది అని తెలుస్తుంది.

## త్రిష.. 40లో కూడా ఇంత బిజీనా



సౌత్ ఇండియాలో స్టార్ హీరోయిన్ గా సుదీర్ఘ కాలం తన ప్రస్థానం కొనసాగించిన అందాల భామ త్రిష. ఈ బ్యూటీ కెరియర్ ఆరంభంలోనే మెగాస్టార్ చిరంజీవి ప్రభాస్ లాంట స్టార్స్ కి జోడీగా నటించింది. ఈ బ్యూటీ ఇండస్ట్రీలోకి అడుగుపెట్టి రెండు దశాబ్దాలకి పైగా అవుతోంది. అయితే కెరియర్ ఎండ్ అయ్యే సమయంలో మరల మణిరత్నం పొన్నియన్ సెల్వన్ సినిమాలో లీడ్ రోల్ చేసింది. ఈ సినిమా మరల త్రిష ఇమేజ్ ని అమాంతం పెంచేసింది. ప్రస్తుతం అదే ఇమేజ్ తో స్టార్ హీరోయిన్స్ కి సైతం పోటీ ఇస్తూ తమిళంలో విజయ్ కి జోడీగా లియో చిత్రంలో నటిస్తోంది. ఈ సినిమా షూటింగ్ దశలో ఉంది. మరో వైపు తెలుగులో మెగాస్టార్ చిరంజీవితో జత కట్టబోతోంది. చిరంజీవితో కెరియర్ స్టార్టింగ్ లో స్టాలిన్ మూవీలో త్రిష నటించింది. మరల ఇన్నేళ్ళ తర్వాత బ్రో డాడీ రీమేక్ లో నటిస్తోంది. త్వరలో ఈ సినిమాకి సంబంధించి అఫీషియల్ ఎనౌన్స్ మెంట్ రానుంది. దీంతో పాటు మలయాళంలో టోవినో థామస్ తో ఒక మూవీలో నటిస్తోంది. భారీ బడ్జెట్ తో పాన్ ఇండియా లెవల్ లోనే ఈ ప్రాజెక్ట్ తెరకెక్కుతోన్నట్లు తెలుస్తోంది. ఇలా మూడు భాషలలో మూడు సినిమాలు చేస్తోన్న త్రిష నుంచి త్వరలో మరికొన్ని సినిమాలు వచ్చే ఛాన్స్ ఉందంట. ఫిమేల్ సెంట్రిక్ కథల కంటే ప్రస్తుతం ఉన్న ఇమేజ్ తో మరికొంత కాలం కమర్షియల్ చిత్రాలలో త్రిష నటించాలని అనుకుంటుందంట. అయితే ఆమె నెక్స్ట్ కెరియర్ లో తమిళంలో లియో మూవీ డిసైడ్ చేయనుంది. తెలుగులో మాత్రం మెగాస్టార్ చిరంజీవి వెంకటేష్ నాగార్జున లాంటి సీనియర్ హీరోలకి జోడీగా నటించే అవకాశాలు అయితే ఉన్నాయి. బాబీ దర్శకత్వంలో బాలకృష్ణ చేయబోయే సినిమా కోసం కూడా త్రిష పేరుని పరిశీలుస్తున్నారని ప్రచారం నడుస్తోంది. ప్రస్తుతం ఈ బ్యూటీ వయస్సు 40 ఏళ్ళు. అయిన కూడా వన్నె తగ్గని అందాలతో ప్రెజెంట్ జెనరేషన్ హీరోయిన్స్ కి త్రిష పోటీ ఇస్తోంది. వయసు పెరుగుతున్న కొద్దీ అదిరిపోయే అందంతో మెరిసిపోతోంది. ఈ నేపథ్యంలోనే ఈ బ్యూటీకి అవకాశాలు పెరుగుతున్నాయని చెప్పొచ్చు.

## డైనోసార్ "సలార్".. టీజర్ కి దద్దరిల్లిన రెస్పాన్స్.!



పాన్ ఇండియా డైనోసార్ యంగ్ రెబల్ స్టార్ ప్రభాస్ హీరోగా దర్శకుడు ప్రశాంత్ నీల్ తెరకెక్కిస్తున్న భారీ యాక్షన్ థ్రిల్లర్ చిత్రం "సలార్" కోసం అందరికీ తెలిసిందే. మరి సలార్ చిత్రం నుంచి మొన్ననే అవైటెడ్ టీజర్ కట్ రిలీజ్ చేయగా దీనికి మొదటి రోజుకి ఇండియన్ సినిమా దగ్గర బిగ్గెస్ట్ రికార్డు రెస్పాన్స్ కొల్లగొట్టింది. ఇక లేటెస్ట్ గా అయితే ఈ మాసివ్ టీజర్ ఏకంగా 100 మిలియన్ వ్యూస్ తో మరో సెన్సేషనల్ రికార్డు అయితే అందుకొని సెన్సేషనల్ ఫీట్ ని సెట్ చేసింది. దీనితో ఈ టీజర్ మరో ఫాస్టెస్ట్ 100 మిలియన్ టీజర్ గా నిలవగా ప్రభాస్ కెరీర్ లో కూడా మరో 100 మిలియన్ టీజర్ గా అయితే ఇది ఆదిపురుష్, సాహో చిత్రాల తర్వాత నిలిచింది. మరి ఈ మాసివ్ రికార్డు ఉన్న ఏకైక హీరోగా కూడా ప్రభాస్ ఇప్పుడు నిలిచాడు. ఇక ఈ భారీ చిత్రానికి రవి బస్రూర్ సంగీతం అందించగా హోంబళే ఫిల్మ్స్ వారు నిర్మాణం వహిస్తున్నారు. అలాగే ఈ చిత్రం ప్రపంచ వ్యాప్తంగా ఈ సెప్టెంబర్ 28న గ్రాండ్ గా రిలీజ్ కాబోతుంది.

## సమంతని రీచ్ కాలేని తమన్నా..!

ఒకప్పుడు అంటే సినిమాల్లో స్పెషల్ ఐటం సాంగ్స్ కోసం ప్రత్యేకమైన డ్యాన్సర్స్ ఉండేవారు. కానీ ఇప్పుడు ట్రెండ్ మారింది స్టార్ హీరోయిన్స్ తోనే ఆ స్పెషల్ సాంగ్స్ చేయిస్తున్నారు. స్టార్ హీరోయిన్స్ ఈ స్పెషల్ సాంగ్స్ చేయడం వల్ల సినిమాకు ఎంతోకొంత ప్లస్ అవుతుందన్న భావనతో ఈ సాంగ్స్ వారితో చేయిస్తున్నారు. అయితే ఈ స్పెషల్ సాంగ్స్ విషయంలో కూడా ఎంత ఆఫర్ ఇచ్చినా చేయనని చెప్పే భామలు ఉన్నారు. ముఖ్యంగా కెరీర్ లో అవకాశాలు కాస్త సన్నగిల్లాయి అనిపించిన ప్రతిసారి ఒక స్పెషల్ సాంగ్ చేసి ఆడియన్స్ ని అలరిస్తున్నారు హీరోయిన్స్. స్పెషల్ ఐటెం సాంగ్స్ విషయంలో హీరోయిన్స్ ఎవరి వెర్షన్ వారిది అన్నట్టుగా ఉంటుంది. స్టార్ క్రేజ్ ఉన్నా సరే అల్లు అర్జున్ పుష్ప 1 లో సమంత ఉ అంటావా మావా అంటూ ఓ ఊపు ఊపేసింది. పాన్



ఇండియా లెవెల్ లో ఈ సినిమా చేసిన హంగామా అంతా ఇంతా కాదు. సమంత స్పెషల్ సాంగ్స్ చేయడం చాలా అరుదు. పుష్ప కి ఆమె స్పెషల్ సాంగ్ సూపర్ హైలెట్ గా నిలిచింది. ఇక తన కెరీర్ మొదటి నుంచి ఓ పక్క స్టార్ హీరోలతో నటిస్తూ మరోపక్క స్పెషల్ సాంగ్స్ చేస్తూ వచ్చింది మిల్కీ బ్యూటీ తమన్నా. సినిమాలైతే ఏంటి సాంగ్స్ అయితే ఏంటి దేనికైనా రెడీ అంటూ తమన్నా తన సత్తా చాటుతూ వచ్చింది. తెలుగుతో పాటుగా కన్నడ తమిళ సినిమాల్లో కూడా స్పెషల్ సాంగ్స్ చేసింది. లేటెస్ట్ గా సూపర్ స్టార్ రజినీకాంత్ నటిస్తున్న జైలర్ సినిమాలో కూడా తమన్నా ఒక సాంగ్ తో ఆడియన్స్ ని సర్ ప్రైజ్ చేసింది. రజిని జైలర్ సినిమాలో కథానాయిక కూడా తమన్నానే. ఈ సినిమా నుంచి కావాలా సాంగ్ లేటెస్ట్ గా రిలీజైంది. సినిమాలో ఇదొక స్పెషల్ సాంగ్ లానే డిజైన్ చేశారు మేకర్స్. అనిరుద్ రవిచందర్ మ్యూజిక్ అందించిన ఈ సాంగ్ జస్ట్ ఓకే అనిపించుకుంది.

ఈ సాంగ్ లో తమన్నా ఓ రేంజ్ లో రెచ్చిపోయి నటించింది. అయితే తమన్నా ఎంత గ్లామర్ షో చేసినా పుష్ప ఉ అంటావా సాంగ్ రేంజ్ లో కావాలా సాంగ్ లేదని ఆడియన్స్ టాక్. ఉ అంటావా సాంగ్ రిలీజ్ అవడమే ఆలస్యం ప్రేక్షకులకు బాగా ఎక్కేసింది. కావాలా సాంగ్ మాత్రం తమన్నా కోసం తప్ప మిగతా ఏ యాస్పెక్ట్ లో మెప్పించలేకపోయారు. ఎలా చూసినా సరే సమంతని రీచ్ అవడంలో తమన్నా వెనకపడ్డదని చెప్పొచ్చు.

## "బేబి" నెగిటివ్ ఫీడ్ బ్యాక్ పై హీరో రెస్పాన్స్!

యంగ్ అండ్ టాలెంటెడ్ హీరో ఆనంద్ దేవరకొండ హీరోగా యంగ్ హీరోయిన్ వైష్ణవి చైతన్య హీరోయిన్ గా ప్రముఖ రచయితా దర్శకుడు సాయి రాజేష్ తెరకెక్కించిన లేటెస్ట్ బ్యూటిఫుల్ లవ్ స్టోరీ చిత్రం "బేబి". మరి "కలర్ ఫోటో" లాంటి అందమైన కథని ఇచ్చిన తాను మరో లవ్ స్టోరీ చేస్తుండడంతో దీనిపై మంచి హైప్ నెలకొంది. పైగా పాటలు కూడా సెన్సేషనల్ చార్ట్ బస్టర్స్ కావడం మరో హైలైట్. అయితే ఈ సినిమా విషయంలో మాత్రం మొదటి నుంచి కూడా హీరోయిన్ ని డీ గ్లామరస్ గా చూపించడం అనే కోణంపై చాలానే నెగిటివ్ కామెంట్స్ వచ్చాయి. ఇన్ ఫాక్ట్ నిన్న ట్రైలర్ వచ్చాక కూడా వస్తున్నాయి అదేంటో..అయితే అలాగే హీరోయిన్ ట్రాన్స్ఫర్మేషన్ పై కూడా లేటెస్ట్ గా నెగిటివ్ ఫీడ్ బ్యాక్ రాగా సినిమా యంగ్ హీరో ఆనంద్ దేవరకొండ సాలిడ్ ఆన్సర్ ఇచ్చాడు. ఇలాంటి కామెంట్స్ నిజానికి అనవసరం, సినిమా చూసిన తర్వాత మీరు మీ అభిప్రాయాన్ని చెప్పడం బెటర్ అంటూ రిప్లై ఇచ్చాడు. తాను కూడా చెప్పింది నిజమే ఈ మధ్య కాలంలో జస్ట్ టీజర్ లు ట్రైలర్ లు చూసే సినిమా మొత్తాన్నే జస్టిస్ చేసేస్తున్నారు. అలాంటప్పుడు సినిమా రిలీజ్ లు ఎందుకు జస్ట్ ట్రైలర్ లు టీజర్ చేస్తే సరిపోతుందిగా వాళ్ళకి. ఇక మాస్ మూవీ మేకర్స్ చాలా కాన్ఫిడెన్స్ గా ఉన్న ఈ చిత్రం ఈ జూలై 14న థియేటర్స్ లో రిలీజ్ కాబోతుంది.

## నాగ్ టబు.. మరోసారి..

ప్రతి సినిమాలో హీరోతో పాటు హీరోయిన్ ఉంటుంది. సినిమా సినిమాకీ హీరో హీరోయిన్ కాంబినేషన్లు మారిపోతూ ఉంటాయి. అయితే ఎంత మంది హీరోయిన్లతో నటించినా కొంత మందితో మాత్రం పెయిర్ బాగా సెట్ అవుతుంది. వారి కాంబినేషన్ ని ప్రేక్షకులు మళ్లీ మళ్లీ చూడాలని కోరుకుంటారు. అలాంటి ఎవర్ గ్రీన్ కపుల్స్ లో నాగార్జున్- టబు కూడా ఒకరు. ఈ జంటకు మామూలు ఫ్యాన్ ఫాలోయింగ్ లేదు. ఒకప్పుడు వీరిద్దరి కాంబినేషన్ లో సూపర్ హిట్ సినిమాలు వచ్చాయి. ముఖ్యంగా నిన్నే పెళ్లాడత సినిమా ఇప్పుడు టీవీలో వచ్చినా ఆ టీవీకి అతుక్కొని పోయి సినిమాలు చూసేవారు చాలా మంది ఉన్నారు. ఆ మూవీలో ప్రేమను చూపించిన విధానం అందరినీ ఆకట్టుకుంది. ఆ మూవీలో పాటు వారిద్దరి



కెమిస్ట్రీకి మెస్మరైజ్ కానివారు ఎవరూ లేరేమో. ఆ తర్వాత వీరు ఆవిడ మా ఆవిడ సినిమాలో కలిసి నటించారు. ఆ తర్వాత మళ్లీ ఈ హిట్ పెయిర్ కలిసి నటించింది లేదు. కానీ తాజాగా ఈ ఎవరీ గ్రీన్ పెయిర్ మరోసారి ప్రేక్షకుల ముందుకు వచ్చి సందడి చేయడానికి రెడీ అవుతోంది. నాగార్జున ఆర్ఎక్స్ 100 ఫేమ్ డైరెక్టర్ అజయ్ భూపతితో ఓ సినిమా చేయడానికి ఇటీవల సైన్ చేశారు. కాగా ఆ సినిమాలో నాగార్జున సరసన టబుని తీసుకోవాలని అనుకుంటున్నారట. ఇదే విషయాన్ని టబు ముందు ఉంచినట్లు తెలుస్తోంది. మరి ఆమె అంగీకరించిందీ లేనిదీ మాత్రం తెలియలేదు. ఒకవేళ ఓకే చెబితే మాత్రం ఈ సూపర్ వీరిద్దరి కాంబినేషన్ కోసమైనా చూసేయవచ్చు. ఇక డైరెక్టర్ అజయ్ భూపతి ప్రస్తుతం మంగళవారం అనే సినిమాతో ప్రేక్షకుల ముందుకు రానున్నారు. ఈ మూవీ ట్రైలర్ ని ఇటీవల విడుదల చేయగా అందరినీ ఆకట్టుకుంది. మరి ఈ మూవీ విడుదల తర్వాత నాగార్జున తో సినిమా పట్టాలెక్కే అవకాశం ఉంది. మరి ఆయన నాగార్జున ఏ విధంగా చూపిస్తారో చూడాలి. మరోవైపు నాగార్జున గతేడాది బంగార్రాజుతో హిట్ కొట్టాడు. ఆ తర్వాత ఘోస్ట్ మూవీతో ప్రేక్షకుల ముందుకు రాగా మిశ్రమ స్పందన వచ్చింది. తర్వాతి సినిమా తో బ్లాక్ బస్టర్ కొట్టాలని ఎదురు చూస్తున్నారు. ఇక టబు విషయానికి వస్తే బాలివుడ్ లో అదరగొడుతోంది. కార్తీక్ ఆర్యన్ భూల్ భూలాయా మూవీలో డ్యూయల్ రోల్ లో నటించి అందరినీ ఆకట్టుకుంది. చాలా కాలం తర్వాత తెలుగులోకి అడుగుపెడుతున్న ఆమె ఎలాంటి హిట్ అందుకుంటారో చూడాలి.




Printed,Published & Owned by: Sajja Dhananjaya Sarath, Printed & published at Unyted Publications, From H.no: #50-61,-3, Rajendra Nagar, Seethampet, Visakhapatnam-16. and SREE SESHASAI ENTERPRISES "D.NO : 3-88, "C/O CHANDRA THEATER," GOSALA VILLAGE, "MAIN ROAD, PENAMALURU MANDAL, KRISHNA DT, ANDHRAPRADESH, India. Editor: Sajja Dhananjaya Sarath. RNI:APTEL/2008/25531,Permitted for posting under concession rates of postage, Postal Registration No. VJ/189/2017-19,Email.editor.prajapalana@gmail.com
PIN: 521151."MOBILE :9912333140 Email : sreeseshasaivja@gmail.com.